

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

కులరహిత సమాజం కోసం తన జీవితాంతం కృషి చేసిన ఆదర్శ నాయకుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్. భారత వ్యవసాయరంగాన్ని ఆధునీకరించడంలో, కార్మిక చట్టాలను రూపొందించటంలో ఆయన పాత్ర కీలకమైనది. సమతావాది, సంఘ సంస్కర్త, జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ మానవతావాది ఆశయాలు స్మరించుకుందాం.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# పులివెందులతో సహా 175లో వైసీపీని ఓడిస్తాం

## జోనల్ సమావేశంలో చంద్రబాబు వెల్లడి

మేం 175 పోటీ చేస్తామా లేదా అనేది మీకు ఎందుకు చెప్పాలి. మేం 175లో వైసీపీని ఓడిస్తాం. పులివెందులలో కూడా జగన్‌ను ఓడిస్తాం అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. విశాఖపట్టణం లో బుధవారం జరిగిన టీడిపి జోన్ 1 సమావేశంలో చంద్రబాబు ప్రసంగించారు. సమావేశంలో పర్టి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, పొలిట్ బ్యూరో సభ్యులు, సీనియర్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నియోజకవర్గ ఇంచార్జ్ లు పాల్గొన్నారు. చంద్రబాబు తన ప్రసంగంలో వచ్చే ఎన్నికల్లో 40 శాతం సీట్లు యువతకు ఇస్తాం. ఈ సారి ముందుగానే అభ్యర్థుల ప్రకటన ఉంటుంది. ఆమేరక ప్రయత్నం చేస్తున్నా అని చెప్పారు. అభ్యర్థి ఎవరు అనేది కాదు. జెండా గెలవాలి అని చూడండి అని చంద్రబాబు పిలుపునిచ్చారు. తెలుగు దేశం పార్టీలో నేతలు అందరినీ

అభ్యర్థి పై కాదు జెండాపై దృష్టి పెట్టాలి
యువతకు 40 శాతం పార్టీ టికెట్‌లు
ముందుగానే అభ్యర్థుల ప్రకటన
గ్రూపులు పెట్టిన వారికి పదవులు రావు
ఎన్నికలు ఎప్పుడు వచ్చినా జగన్ గెలిచే అవకాశమే లేదు
పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం



కలుపుకుని పోవాలి. కొందరు పార్టీలో విభేదాలు సృష్టించాలని చూస్తున్నారు. విభేదాలు సృష్టించిన నేతలకు పదవులు రావు, పార్టీలో గ్రూపులు పెట్టిన వారికి పదవులు రావు. పార్టీలో త్యాగాలు చేసిన వారికి, పనిచేసిన వారికి పదవులు వస్తాయి. నాలుగేళ్ళు పోరాడారు. మీ త్యాగాలు మరిపోం. అయితే పార్టీ బలోపేతం కోసం బయట వాళ్ల వస్తే పార్టీలో చేర్చుకోండి. మొదటి ప్రాధాన్యం పార్టీలో ముందు నుంచి ఉన్నవారికే, ఆ తరువాతనే పార్టీలో చేరే వారికి ప్రాధాన్యం అని చంద్రబాబు స్పష్టం చేశారు. అచ్చెన్నాయుడు తో మొదలు పెట్టి అందరిపై తప్పుడు కేసులు పెట్టారు. ఎన్నికేసులు పెట్టినా క్యాడర్, లీడర్లు II,III లో

# గుడ్ మార్నింగ్ కేటు.. ఇవిగో నీ కబ్జాలకి ఆధారాలు

## రాజీనామా ఎప్పుడు చేస్తావు సోషల్ మీడియా రంగమార్తాండ ? - ఆధారాలు విడుదల చేసిన నారా లోకేష్



గుడ్ మార్నింగ్ అంటూ ధర్మవరంలో గుట్టలు, చెరువులు, భూములు గుటకాయ స్వాహా చేస్తోన్న ఎమ్మెల్యే కేటురెడ్డి ఇవిగో నీ కబ్జాలకి ఆధారాలు ఎప్పుడు రాజీనామా చేస్తావంటూ నారా లోకేష్ ప్రశ్నించారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో బుధవారం ఎమ్మెల్యే బినామీలైన ఆయన అనుచరులు చేసిన కబ్జాలకి సంబంధించిన ఆధారాలు విడుదల చేశారు. ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలంలో ఎమ్మెల్యే

ముదిగుబ్బ మండలంలో
ఎమ్మెల్యే కేతిరెడ్డి రైట్ హ్యాండ్
నారాయణరెడ్డి కబ్జాలు
రూ.60 కోట్ల విలువైన 30 ఎకరాల ఆక్రమణల
ఆధారాలు విడుదల చేసిన నారా లోకేష్

కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రధాన అనుచరుడు నారాయణరెడ్డి, స్థానిక వైసీపీ నేతలతో కలిసి చేసిన భూకబ్జాలు బయటపెట్టారు. ధర్మవరంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి భూకబ్జాలు బయటపెడితే అమరావతి పారిపోయి, ఉండవల్లి కరకట్టపై ఫోటో షూట్ ఛాలెంజ్ లు చేస్తున్నారని, అయినా సరే ఆయన ఛాలెంజ్ ను స్వీకరించామని చెప్పిన నారా లోకేష్ రెండో రోజు ఎమ్మెల్యే గ్యాంగ్ భూ ఆక్రమణల పత్రాలు, ఫోటోలు విడుదల చేశారు. III లో

### లోకేష్‌కు తప్పిన పెనుప్రమాదం



యువగళం పాదయాత్రలో భాగంగా ప్రస్తుతం ఉరవకొండ నియోజకవర్గంలో పర్యటిస్తున్న నారా లోకేష్ కు బుధవారం పెను ప్రమాదం తప్పింది. కూడేరులో క్రేన్ నుంచి గజమాల తెగి లోకేష్ పై పడింది. ఒక్కసారిగా వేలాదిమంది రావడంతో తోపులాట జరిగి ఈ సంఘటన చోటుచేసుకుంది. లోకేష్ పాదయాత్రకు భద్రత కల్పించడంలో పోలీసులు పూర్తిగా III లో




పోనీలే, పూర్తికాలం మనమే ఎమ్మెల్యేగా ఉండొచ్చు! మధ్యలోనే ఊడిచావదు!

# ప్రణయ్ రెడ్డి భూ దందాలు అనంతం

## మాజీ ఎంఎల్ఏ విశ్వేశ్వర్ రెడ్డి కుమారుడిపై నారా లోకేష్ ధ్వజం

- లే ఔట్ కోసం ఎకరాకి 5లక్షలు కప్పం కట్టాలా?
- నకిలీ ఎన్ ఓ సీ లతో భూమి కాజేసే ప్రయత్నం
- నకిలీ డి పట్టాలతో కోట్లు విలువ చేసే భూమి స్వాహా
- టిడిపి హయాంలోనే ఉరవకొండ అభివృద్ధి
- పయ్యావుల కేశవ్‌పై ప్రశంసలు
- కూడేరు బహిరంగ సభలో లోకేష్

ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి కుమారుడు ప్రణయ రెడ్డి అనంతపురం, కూడేరు ప్రాంతాల్లో పెద్ద ఎత్తున భూదందాలు చేస్తున్నాడు. కూడేరు పరిధిలో ఎక్కడ లేఅవుట్ వేయాలన్న ఎకరాకు ఐదు లక్షలు ప్రణయ్ రెడ్డికి కప్పం కట్టాల్సిందే. ఈ ప్రణయ్ రెడ్డి అక్రమాలు ఎంతవరకు వెళ్లాయంటే కూడేరులో ఓ మహిళకు చెందిన భూమిని ఫేక్ IV,V లో



# ఉరవకొండలో యువనేతకు జననీరాజనం

**అడుగడుగునా మహిళల హారతులు - కూడేరు బహిరంగసభకు పోటెత్తిన జనం**



యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మండుటండలను సైతం లెక్కచేయకుండా అనంతపురం జిల్లాలో ఉత్సాహంగా సాగుతోంది. 61వరోజు పాదయాత్ర అనంతపరం రూరల్ పిల్లగుండ్ల ఎంవైఆర్ కళ్యాణ మండపం నుంచి ప్రారంభమైంది. తొలుత దివంగత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి యువనేత లోకేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా టీడీపీ ముఖ్యనాయకులు యువనేతను



కలిసి సంఘీభావం తెలిపారు. అనంతరం సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమంలో అభిమానులు పెద్దఎత్తున సెల్ఫీ దిగేందుకు పోటీపడ్డారు. తనను కలిసేందుకు వచ్చిన వారందరినీ యువనేత ఆప్యాయంగా పలకరిస్తూ.. వారి ఇబ్బందులను తెలుసుకుంటున్నారు. కూడేరు మండలం గొట్కూరు వద్ద పాదయాత్ర ఉరవకొండ నియోజకవర్గంలో ప్రవేశించింది. ఈ సందర్భంగా ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ నేతృత్వంలో నియోజకవర్గానికి చెందిన



పార్టీనేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీ గజమాలతో యువనేతను సత్కరించి, ఆత్మీయస్వాగతం పలికారు. గొట్కూరు గ్రామస్తులు యువనేతను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. మధ్యాహ్నం భోజన విరామానంతరం కూడేరులో జరిగిన బహిరంగసభకు ప్రజలు పోటెత్తారు. బుధవారం నాడు 15.5 కిలోమీటర్ల మేర కొనసాగిన పాదయాత్ర కూడేరులోని విడిది కేంద్రానికి చేరింది. గురువారం



యువగళం పాదయాత్ర కోటంక వద్ద పాదయాత్ర శింగనమల నియోజకవర్గంలో ప్రవేశించనుంది.

**యువనేత ఎదుట వ్యక్తమైన సమస్యలు:**

**ఇంటిల్లిపాది పనిచేసిన పూటగడవం లేదు**

**-పోలన్న, బేలుదారి కూలీ, ఉరవకొండ.**

కట్టుబడి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నా, గత నాలుగేళ్లుగా ఇసుక దొరక్క పనులు సాగడం లేదు. వారానికొకరోజు మాత్రమే పని దొరుకుతోంది. నాకు ముగ్గురు బిడ్డలు ఉన్నారు. ఒకడిని చదువుకు పంపించా. మిగతా ఇద్దరూ నాతో పనికి వస్తారు. సక్రమంగా పనుల్లేక ఇంటిల్లపాది పనిచేసిన పూటగడవం లేదు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి ఉన్నపుడు మాకు విసుగొస్తే తప్ప నెలంతా పుష్కలంగా పనులు దొరికేవి. డిగ్రీ చదువుకుంటున్న చిన్న కొడుకుకి కూడా ప్రభుత్వం నుంచి సాయం అందడం లేదు. మళ్లీ మాకు దండిగా పనులు దొరకాలంటే చంద్రబాబే సిఎం కావాలి.



**ఉన్న పరిశ్రమలను తరిమేశారు!**

**-గంటుముక్కల రమేష్, కదరగుంట**

నేను వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించు కుంటున్నా. 10ఎకరాల్లో చీనీ, దానిమ్మ సాగుచేస్తే గత ఏడాది అకాల వర్షాలవల్ల రూ.6లక్షల నష్టం వచ్చింది. మా అమ్మకు పెన్షన్ ఇవ్వడం లేదు. నాకు ఇద్దరు చదువుకునే బిడ్డలు ఉన్నారు. చంద్రబాబు హయాంలో డ్రిప్ పరికరాలు పెట్టుకునేందుకు 90శాతం సబ్సిడీ ఇచ్చేవారు. ఇప్పుడు ఆ పథకాన్ని మూలనబెట్టారు. గత



నాలుగేళ్లుగా నియోజకవర్గానికి కొత్త పరిశ్రమలు తేకపోగా సుజలాన్ గాలిమరల పరిశ్రమను తరిమేశారు. గత ప్రభుత్వంలో యునిక్ డ్రిప్ పేరుతో నియోజకవర్గాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని 70శాతం పనులుచేస్తే జగన్ వచ్చాక నిలిపేశారు. గ్రామాల్లో చేతిపంపులు రిపేరు చేసే దిక్కుకూడా లేదు. రాష్ట్రం మళ్లీ బాగుపడాలంటే చంద్రబాబు గారే ముఖ్యమంత్రిగా రావాలి.



**టీడీపీ వాడినని రూ.4కోట్లు పెండింగ్ పెట్టారు**

**-దాసరి ప్రతాప్ నాయుడు, పెంచలంపాడు**

తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా నీరు-చెట్టు పథకం కింద పెంచలపాడు గ్రామం. విడుపునగల్ మండలంలో అనేక పనులు చేశాం. వీటికి సంబంధించి వైసీపీ ప్రభుత్వ హయాంలో నాకు రావాల్సిన కోటి రూపాయల బిల్లులను ఉద్దేశపూర్వకంగా నిలిపేశారు. దీనిపై పలుమార్లు పంచాయతీరాజ్ శాఖ రాష్ట్ర కార్యాలయానికి తిరిగినా ఫలితం లేదు. దీనిపై కోర్టులో





న్యాయమైన పోరాటం చేస్తే, కోర్టు నాకు అనుకూలంగా తీర్పునిచ్చింది. అయినప్పటికీ ప్రభుత్వం కోర్టు ఆదేశాలను పట్టించుకోలేదు, నాకు బిల్లులు విడుదల చేయలేదు. గోకుల్ షెడ్లు నిర్మించే పనులను కూడా చేశాను. దీనికి సంబంధించి రూ.2కోట్లను వైసీపీ ప్రభుత్వం నాకు పెండింగ్ పెట్టింది. బిల్లులు అడిగితే ఆ స్కీమ్ ను రద్దు చేశామని అధికారులు చెబుతున్నారు. నాకు రావాల్సిన బకాయిలుకు సంబంధించిన ఎం.బుక్ ను కూడా అధికారులు చూపించడం లేదు. కేజీబీవీ పాఠశాలలకు



కాంపౌండ్ వాల్ నిర్మించే పనులు చేయించాను. దానికి సంబంధించి కోటి రూపాయల బిల్లులను కూడా వైసీపీ ప్రభుత్వం నాకు పెండింగ్ పెట్టింది. దీనిపైనా అధికారులు నాపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ నన్ను ఆర్థికంగా ఇబ్బందులు పెడుతున్నారు.

**వైసీపీ నాయకులు దాడిచేస్తే కేసు నమోదు చేయలేదు**

**- కిట్టు, ఉరవకొండ టౌన్**

ఉరవకొండ నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి ప్రణయ్ రెడ్డి



అనుచరులు నాపై కక్షపూరితంగా దాడి చేశారు. దీనిపై నేను ఉరవకొండ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాను. పోలీసులు నేను పెట్టిన ఫిర్యాదుపై కేసు నమోదు చేయలేదు. అధికారపార్టీ నాయకులకు మొగ్గుచూపి నాపై దాడి చేసిన వారిని వదిలేశారు. నాకు న్యాయం జరగలేదు.

**నన్ను చంపాలని వైసీపీ నాయకులు ప్రయత్నించారు**

**- పేరం.కేశవ, ఉరవకొండ టౌన్**



వైసీపీ ప్రణయ్ రెడ్డి అనుచరులు నన్ను ముసుగు వేసి కొట్టారు. మారణాయుధాలతో నాపై విచక్షణారహితంగా దాడి చేశారు. చంపడానికి ప్రయత్నం చేశారు. దీనిపై కేసు నమోదు చేశాను. అధికారాన్ని అడ్డుపెట్టుకుని వైసీపీ గూండాలు కేసు నుండి బయటపడేందుకు ప్రయత్నం చేస్తున్నారు. నాకు అన్యాయం చేయడానికి కొంత మంది అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. వైసీపీ పాలనలో టీడీపీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులకు రక్షణ లేదు.

# పులివెందులతో సహా 175లో వైసీపీని ఓడిస్తాం





(మొదటిపేజీ తరువాయి)

భయపడలేదు. ఎన్నికేసులు పెట్టినా పార్టీ పోరాటం ఆగదు అని చెప్పారు. పట్టభద్రుల ఎన్నికల్లో తిరుగుబాటు, వచ్చే ఎన్నికల్లో ప్రజా తిరుగుబాటు అవుతుందని వెల్లడించారు. జగన్ కు ఎప్పుడూ విశాఖపై ప్రేమ లేదు. విశాఖ భూములు, ఆస్తులపై ప్రేమ. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా జగన్ గెలిచే అవకాశమే లేదు. ఈ ప్రభుత్వ ఎక్సైపైరీ టైం వచ్చింది. మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో జగన్ మైండ్ బ్లాక్ అయ్యి. ఇప్పుడు ఎమ్మెల్యేలను గౌరవిస్తా అంటున్నాడు. ఈ నాలుగేళ్లు తెలుగు దేశం పార్టీ కోసం పోరాడిన మీకు శిరసు వంచి ధన్యవాదాలు తెలుపుతున్నానని చంద్రబాబు చెప్పారు. విశాఖ జోన్ సమావేశం సక్సెస్ అయ్యింది. ఉత్సాహంగా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ స్పందన చూస్తే అర్థం అవుతుంది. వచ్చే ఎన్నికల్లో గెలిచేది తెలుగు దేశం పార్టీనే అన్నారు. మొన్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చింది శాంపిల్ గెలుపు మాత్రమే. వచ్చే ఎన్నికల్లో పెద్ద విజయం ఖాయం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కేవలం 20 రోజుల ముందు అభ్యర్థిని ప్రకటించినా ప్రజలు మద్దతు పలికి గెలిపించారు. ఒక గెలుపు విజయం ఇస్తుంది. ఒక గెలుపు కుంగదీస్తుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు పార్టీకీ జోష్ ను ఇచ్చింది అని చంద్రబాబు పేర్కొన్నారు.

**వై నాట్ పులివెందుల**

వైసీపీ అంటున్నట్లు వై నాట్ 175 కాదు. ఇప్పుడు చెపుతున్నా వై నాట్ పులివెందుల అని చంద్రబాబు ప్రశ్నించారు. ఎప్పుడు కూడా మనిషి అనేవాడు భూమి మీద నడవాలి. కానీ జగన్ ఆకాశంలో నడిచాడు. పరదాల చాటున నడిచాడు. నాకు అడ్డం లేదు అనుకున్నాడు. అడ్డదారులు తొక్కాడు. తెలుగు దేశంతో పెట్టుకున్న జగన్ ను చిత్తు చిత్తుగా ఓడించి బంగాళాఖాతంలో కలుపుతారు అని హెచ్చరించారు. పార్టీ ఎమ్మెల్యేలను జగన్ నిన్నటి వరకు హీనంగా చూశాడు. ఇప్పుడు వారికి గౌరవం ఇస్తాను అంటున్నాడు. మనకు గత ఎన్నికల్లో 23 సీట్లు వస్తే ఇది దేవుడి స్క్రిప్ట్ అని హేళన చేశాడు. అందుకే దేవుడి ఆ స్క్రిప్ట్ తిరగరాశాడు. 23వ సంవత్సరం, 23వ తేదీ 23 ఓట్లతో మన ఎమ్మెల్సీ గెలిచారు. ఇదీ దేవుడి స్క్రిప్ట్ అని చంద్రబాబు వెల్లడించారు. రాజకీయ పార్టీలపై కేసులు పెట్టడం, శుక్రవారం వస్తే ప్రజల ఆస్తుల మీదకు ప్రొక్లైనర్లు పంపడం చేశాడు. తప్పుడు పనులు చేసిన జగన్ కు మొన్నటి ఎన్నికలు గుణపాఠం. మొన్నటి వరకు 80 మంది ఎమ్మెల్యే లను తీసేస్తాను అన్నాడు. ఇప్పుడు బాబ్బాబు అంటున్నాడు. జగన్ కు వెన్నెముకలో వణుకు పుట్టింది అని చంద్రబాబు పేర్కొన్నారు. ఎప్పుడు ఎన్నికలు పెట్టినా గెలిచే పార్టీ టీడీపీ అని తెలిసిపోయింది. అందుకే జగన్ లో వణుకు. మనల్ని అవహేళన చేసిన వారికి మైండ్ బ్లాక్ అయ్యింది. మొన్న జరిగిన ఎన్నికల్లో వచ్చిన తీర్పుకు కూడా జగన్ వక్రభాష్యం చెప్పాడు. ఓటమిని ఒప్పుకోని మనస్తత్వం ఉన్న వ్యక్తి జగన్ అని చంద్రబాబు విమర్శించారు.

**ప్రజలను అవమానించారు**

ప్రజలను బటన్ బ్యాచ్ అని జగన్ ప్రజలను అవమానించారు. ప్రజల డబ్బులు ప్రజలకు పంచి లబ్దిదారులను బటన్ బ్యాచ్ అని అన్నాడు అని చంద్రబాబు ఆరోపించారు. బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంతో ప్రజల్లో చైతన్యం తెచ్చాం. జగన్ ఇక ఏ ఎన్నికల్లో గెలవడు. ప్రజా జీవితానికి జగన్ అనర్హుడు అని చంద్రబాబు ధ్వజమెత్తారు. తెలుగుదేశం దేశంలో చక్రం తిప్పిన పార్టీ. నాడు దేశంలో ప్రధాన ప్రతిపక్షంగా పనిచేసిన ఘనత ఉన్న పార్టీ టీడీపీ. ఒక ప్రాంతీయ పార్టీ సాధించిన ఘనత అది అని ఆయన పేర్కొన్నారు. తెలుగు దేశం పార్టీ లేకుండా చేయడం నీవల్ల కాదు అని సవాల్ చేశారు. ఒంటిమిట్ట శ్రీరాముడి పెళ్లికి ముఖ్యమంత్రి ఎందుకు వెళ్లలేదు? అని ప్రశ్నించారు. నాకు నచ్చిన నగరం విశాఖ పట్నం. నీతి నిజాయితీ ఉన్న ప్రాంతం ఉత్తరాంధ్ర. ఇప్పుడు ఆ ఉత్తరాంధ్ర ప్రజలే ఎన్నికల్లో కర్రు కాల్చి జగన్ కు వాత పెట్టారు. హుద్ హుద్ వచ్చినప్పుడు ఇక్కడే మకాం వేసి సాయం అందేలా చేశా. తిత్లీ వస్తే, ఆ ప్రాంతం కోలుకున్న తరువాతనే అక్కడ నుంచి వెళ్లాను అని వివరించారు. నాలుగేళ్లు అయ్యింది. ఈ జగన్ ఉత్తరాంధ్రకు ఏం చేశాడు చెప్పగలడా? అని ప్రశ్నించారు. ఒక్క పని చేయని జగన్ ను ఉత్తరాంధ్ర ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించాలి అని పిలుపునిచ్చారు. టీడీపీ గెలిచి ఉంటే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పోలవరం పూర్తి అయ్యేయి. వంశధార నాగావళి అనుసంధానం పూర్తి అయ్యి ఉంటే ఈ మూడు జిల్లాల్లో నీటి ఎద్దడి లేకుండా ఉండేది. ఉత్తరాంధ్రలో ఇరిగేషన్ పై 1600 కోట్లు ఖర్చు పెడితే...ఈ ప్రభుత్వం కనీసం 400 కోట్లు కూడా ఖర్చు పెట్టలేదు. నాడు తీసుకున్న నిర్ణయాల వల్ల తెలంగాణ ఇప్పుడు దేశంలో పర్ క్యాపిటా ఇన్ కంలో టాప్ లో చేరింది అని చంద్రబాబు వివరించారు. తెలంగాణ అలా ముందుకు వెళుతుంటే, ఏపిలో మాత్రం అప్పుల్లో మునిగిపోయింది అని ఆవేదన వ్యక్తం చేశారు.

**విద్యావ్యవస్థ నాశనం**

జగన్ ప్రభుత్వం ఎడ్యుకేషన్ వ్యవస్థను కూడా నాశనం చేసింది. రాష్ట్రానికే తమానికం అయిన గీతం విద్యాసంస్థను కూల్చడానికి జగన్ ప్రొక్లెయిన్ తీసుకుని వెళ్లాడు. విశాఖలో ఐఐఎం పెట్టాం, ట్రైబల్ యూనివర్సిటీ కేటాయించాం. కానీ ఈ సిఎం రంగులు వేసుకోవడం తప్ప ఏమీ చేయడం లేదు అని చంద్రబాబు విమర్శించారు. మనం నాటిన చెట్లకు రంగులేసుకున్న 'చీప్' నేతలు వైసీపీ నేతలు అని ఎద్దేవా చేశారు. రిషికొండకు గుండు కొట్టేశారు ఈ వైసీపీ నేతలు. రిషికొండకు మనం వెళతాం అని ప్రభుత్వం భయపడుతుంది. మనం వెళ్లకుండా అడ్డుపడుతుంది. రఘురామ రెడ్డి అనే ఐపిఎస్ అధికారి ఆదేశాలతో అడ్డంకులు సృష్టించారు. వీళ్లు మూల్యం చెల్లిస్తారు. నాడు భోగాపురం విమాశ్రయం కోసం 97 శాతం భూ సేకరణ పూర్తి చేశాం. నాలుగేళ్లు అయ్యింది జగన్ ఒక్క ఇటుక వెయ్యలేదు. మళ్లీ టీడీపీ వస్తుంది. భోగాపురం పూర్తి చేస్తుంది అని వెల్లడించారు. నాడు విశాఖలో మెడ్ టెక్ జోన్ తీసుకువచ్చాం. ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్ కంపెనీ నీ తెస్తే దాన్నీ ఈ ప్రభుత్వం తరిమేసింది అని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ ఒక సుందరమైన నగరం. దీన్ని ఆర్థిక రాజధానిగా, ఐటీ హబ్ గా చేయాలని ప్రయత్నం చేశాం. విశాఖలో 5 ఏళ్లలో మూడు సార్లు సిఐఐ సదస్సులు పెట్టాం. 16 లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు చేసుకున్నాం. వైసీపీ ఈ నాలుగేళ్లలో ఒక్క చిన్న కార్యక్రమం కూడా చేయని చెత్త ప్రభుత్వం ఈ ప్రభుత్వం. పోలవరం ముంపు బాధితులకు డబ్బులు ఇవ్వలేదు. మహేంద్ర తనయ ఆఫ్ షోర్ ప్రాజెక్టును జగన్ పూర్తి చెయ్యలేదు అని ఆరోపించారు. అశోక్ గజపతి రాజు కుటుంబం ప్రజలకు భూములు ఇచ్చారు. మన్సాస్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేశారు. అలాంటి వ్యక్తిని సింహాచలం ట్రస్ట్ చైర్మన్ పోస్టునుంచి దించేశారు. అశోక్ గజపతి రాజును అవమానించారు. అవినీతి ఆరోపణలు చేశారు. అనేక అడ్డంకులు సృష్టించారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 ద్వారా స్థానిక గిరుజనులకే ఉద్యోగాలు అనే ఉత్తర్వు ఇప్పుడు పోయింది. దీనిపై వచ్చిన న్యాయపరమైన సమస్యల్లో ప్రభుత్వం పోరాడ లేదు. నాడు గిరిజన ప్రాంతాల్లో బైక్ అంబులెన్స్ లు కూడా పెట్టాం. ఇప్పుడు అవన్నీ అందుబాటులో లేకుండా పోయాయి. దీంతో అడవిలోనే కాన్పులు జరుగుతున్నాయి. ఏజెన్సీ ఏరియాలో వివిధ ఆంక్షలలో ప్రభుత్వ పథకాలు గిరిజనులు అందకుండా కొత్త జీవో తీసుకువచ్చారు. 10 ఎకరాల పొలం ఉండకూడదు. ఆటో ఉంటే కూడా సంక్షేమ పథకం రాదు అనే నిబంధనలతో ఇబ్బందులు పెట్టారు అని చంద్రబాబు తెలిపారు. ఏజెన్సీ నుంచి దొంగ దారిన లేటరైట్ పేరుతో బాక్సైట్ తవ్వి తీసుకువెళుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో మద్య పాన నిషేదం చేస్తానని చెప్పిన జగన్ ఇప్పుడు ఏం చేస్తున్నాడు. రాష్ట్రంలో నాణ్యత లేని మద్యం, నెంబర్ 2 మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. పేద వర్గాలను జలగల్లా పీలుస్తున్న సిఎం జగన్. నాడు మద్య పాన నిషేదం చేస్తాను అని ఇప్పుడు జగన్ మాట మార్చాడా లేదా? జగన్ ది నోరా.లేక ఏమనాలి?అని ప్రశ్నించారు.

**బండారం బయటపడింది**

వివేకా హత్య జరిగితే నారాసుర రక్త చరిత్ర అని మనపై ఆరోపణలు చేశాడు. ఇప్పుడు గూగుల్ టేకవుట్ ద్వారా మొత్తం బండారం బయట పడింది అని చంద్రబాబు చెప్పారు. ఇప్పుడు రాష్ట్రంలో ఇసుక దొరుకుతుందా....రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఇసుక మాఫియా నడిపిస్తున్నారు. జిల్లాకు నెలకు రూ.25 కోట్లు టార్గెట్ పెట్టి ఇసుకపై అవినీతికి పాల్పడుతున్నారన్నారు. ఒక్క విశాఖపట్నంలోనే రూ. 40 వేల కోట్లు ఆస్తులు వైసీపీ నేతలు రాయించుకున్నారు. బెదిరించి, గన్ పెట్టి ప్రజల ఆస్తులు రాయించుకున్నారు. కార్తీక వనం ఏమయ్యింది? ప్రేమ సమాజం భూములు ఏమయ్యాయి? దసపల్లా భూములుఏమయ్యాయి? హైగ్రీవ భూములు ఏమయ్యాయి? విశాఖలో రూ. 40 వేల కోట్ల విలువైన భూములు వైసీపీ నేతలు కొట్టేశారు అని ఆరోపించారు. టిడిపి అధికారంలోకి రాగానే సిట్ ఏర్పాటు చేసి లాక్కున్న భూములు అన్నీ తిరిగి ఇప్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. జగన్ రెడ్డీ నీ బంధువు అనీల్ రెడ్డికి విశాఖలో ఏంపని? ఇక్కడ ఓవ్యక్తికి చెందిన 50 ఎకరాల భూమి కొట్టేశాడు అని ఆరోపించారు. 14 ఏళ్లు సిఎంగా ఉన్నాను నేను. కానీ విశాఖలో చిన్న ఇల్లు కట్టుకోలేదు. విశాఖలో మా హయాంలో ఎప్పుడూ భూ కబ్జాలు లేవు. జగన్ ఇక్కడి ఆస్తులు అన్ని కావాలి. 22ఎ పేరుతో భూములను కాజేస్తున్నారు. ఆ నిబంధన పెట్టి సెటిల్మెంట్లు చేసుకున్నారన్నారు. ధర్మాన ప్రసాద రావు, బొత్స ఏం మాట్లాడుతారో అర్థం అవుతుందా? మన దగ్గర కార్పొరేటర్ గాపని చేసిన ఒకాయన ఏం మాట్లాడుతాడు? పెట్టుబడులు అంటే కోడి గుడ్డు అంటాడు అని విమర్శిం చారు. రాష్ట్రంలో నేడు గంజాయి కల్చర్, గన్ కల్చర్ వచ్చింది అంటే మనం సిగ్గు పడాలన్నారు.

# ప్రణయ్ రెడ్డి భూదందాలు అనంతం



(మొదటిపేజి తరువాయి)

ఆధార్ కార్డు సృష్టించి కొట్టేశాడు అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. ఆ మహిళ కేసు పెడితే ఇతని అక్రమాలు బయటపడ్డాయి. ఈ కేసులో జైలుకు కూడా వెళ్లి వచ్చాడు అని చెప్పారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం ఉరవకొండ నియోజకవర్గం కూడేరు లో జరిగిన భారీ బహిరంగ సభలో లోకేష్ ప్రసంగించారు. లోకేష్ ఎంఎల్ఏ. ఆయన కుమారుడు చేసిన అవినీతి గురించి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తన ప్రసంగంలో ఎంఎల్ఏ కుమారుడు కూడేరు మండలం కమ్మూరు గ్రామ పరిధిలో అసైన్డ్ భూమికి సంబంధించి నకిలి ఎన్ఓసీలు సృష్టించి భూమి కాజేడానికి ప్రయత్నించాడని లోకేష్ ఆరోపించారు. ఆ కేసులోనూ జైలుకు వెళ్లాల్సిన వాడు, కానీ అధికారులను బలి చేసి తాను తప్పించుకున్నాడన్నారు. ఉరవకొండ నియోజకవర్గం లో గాలి మరలకు సంబంధించి అనేక అక్రమాలు చేస్తున్నాడు. విండ్ పవర్ సంస్థలకు వాహనాలన్నీ ఈయనే సప్లై చేస్తున్నాడు. ఇటీవల ఓ సంస్థ వీళ్లు పంపించే వాహనాలు బాలేవని చెప్పినందుకు వాళ్ల తలలు పగలగొట్టారు.

గాలి మరల వద్ద పనిచేసే సెక్యూరిటీ గార్డులను శ్రమ దోపిడీ చేస్తున్నాడు. సంస్థల నుంచి పెద్ద మొత్తంలో వేతనాలు తీసుకొని. సెక్యూరిటీ గార్డులకు మాత్రం సగం కూడా ఇవ్వడం లేదన్నారు. ఆఖరికి పేదల బియ్యాన్ని కూడా కర్ణాటక లో అమ్ముతున్నాడని ఆరోపించారు. కర్ణాటకలోని హాసన్ నుంచి హైదరాబాద్ వరకు హెచ్పిసిఎల్ గ్యాస్ పైప్ లైన్ ఏర్పాటు చేస్తోంది. కూడేరు మండలంలో హెచ్పీసీఎల్ గ్యాస్ పైప్ లైన్ పరిహారం విషయంలో సుమారు ఐదు కోట్ల వరకు అక్రమాలు చేశారు. నిజంగా నష్టపోతున్న రైతులకు అరకొరా పరిహారం అందించారు. తన అనుచరుల భూముల్లో పండ్ల తోటలు లేకపోయినా ఉన్నట్లు సృష్టించి ఒక్కొక్కరు 10 లక్షలు చొప్పున పరిహారం కొట్టేశారు. కూడేరు మండలం కమ్మూరు గ్రామంలో నక్కలగుట్టను ప్రణయ్ అనుచరుడు కబ్జా చేశాడు. అక్కడితో ఆగకుండా గుట్టపై చీని చెట్లు ఉన్నట్లు సృష్టించి రూపాయలు లక్షల్లో పంట నష్ట పరిహారం కాజేశాడు. నకిలీ డి పట్టాలు సృష్టించి కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమిని కొట్టేశాడు అని లోకేష్ ధ్వజమెత్తారు.

**టిడిపి హయాంలోనే ఉరవకొండ అభివృద్ధి**

ఉరవకొండని అభివృద్ధి చేసింది టీడీపీ. 50 వేల ఎకరాలకు సాగు నీరు అందించాలి అనే ఉద్దేశంతో మెగా డ్రిప్ పథకాన్ని ప్రారంభించాం. 890 కోట్లు కేటాయించి పనులు చేసాం. 90 శాతం పనులు పూర్తయ్యాయి. కానీ ఈ దుర్మార్గపు ప్రభుత్వం వచ్చి ఆ పథకానికి ఫుల్ స్టాప్ పెట్టేసింది అని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉరవకొండలో 8.50కోట్లతో 50పడకల అధునాతన ప్రభుత్వ వైద్యశాల నిర్మాణం చేశాము. అనంతపురం నుంచి విడపనకల్ వరకు 70కిలోమీటర్ల మేరకు 332 కోట్లతో నూతన రోడ్డు నిర్మాణం మరియు పెన్నహోబిళం బ్రిడ్జ్ నిర్మించడం జరిగింది. ఉరవకొండ నియోజకవర్గం లో ప్రతి పల్లెకి త్రాగునీటిని అందచేయాలని ఉద్దేశ్యంతో 53 కోట్లతో త్రాగునీటి పథకం మంజూరు చేసాం. గుంతకల్ బ్రాంచ్ కెనాల్ ఆధునీకరణ కొరకు 330 కోట్లతో దాదాపు పనులు పూర్తి చేయడం జరిగింది. నియోజకవర్గంలో 36 కోట్లతో 19 గ్రామీణ రోడ్లు మంజూరు చేయిచడం జరిగింది. ఉరవకొండ పట్టణంలో 11 కోట్లతో బైపాస్ నుండి మార్కెట్ యార్డ్ వరకు నాలుగు వరుసల సిమెంట్ రోడ్డు నిర్మాణం వేయడం జరిగింది అని వివరించారు. ఉరవకొండ పట్టణంలో టిడిపి హయాంలో మూడు వేల మందికి ఇంటి పట్టాలు ఇచ్చాము. వాటికే ఈ ప్రభుత్వ హయాంలో పేరు మార్చి జగనన్న కాలనీల పేరుతో ఇంటి పట్టాలు మంజూరు చేశారు. టిడిపి హయంలో పీఎంఏవై - ఎన్టీర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకం క్రింద ఉరవకొండ నియోజకవర్గంలో 16 వేల ఇల్లు మంజూరు చేయించాము. ఇది రాష్ట్రంలోనే అత్యధికం అని చెప్పారు. దున్నపోతు ప్రభుత్వం వచ్చిన తరువాత ఉరవకొండని ఒక తన్ను తన్నింది. డ్రిప్ ఇరిగేషన్ పనులు ఆగిపోయాయి,

బెలుగుప్ప మండలంలో హంద్రీనీవా 36వ ప్యాకేజ్ పనులు ఆగిపోయాయి, వజ్రకరూర్ మండలంలో హంద్రీనీవా ద్వారా నీరందించాల్సిన 33వ ప్యాకేజ్ పనులు ఆగిపోయాయి, గుంతకల్ బ్రాంచ్ కెనాల్ ఆధునీకరణ పనులు ఆగిపోయాయి. ప్రభుత్వం ఏర్పాటు అయిన ఆరు నెలలులోనే డిస్ట్రిబ్యూటరీలకు లత్తవరం, పెన్నానిపల్లి, కోనాపురం, చాబాల, ధర్మపురి గ్రామాలకు నీరు అందిస్తాం అని జగన్ మోహన్ రెడ్డి గారు ఉరవకొండ నియోజకవర్గ పాదయాత్రలో ప్రకటించారు కానీ ఇంతవరకు పనులు మొదలుపెట్టలేదు. హంద్రీనీవా కాలువ వెడల్పు చేస్తాం అని జగన్ మోహన్ రెడ్డి గారు ప్రకటించారు ఇంతవరకు వాటికి సంబంధించిన పనులు కూడా మొదలు పెట్టలేదు అని విమర్శించారు. లత్తవరం, పెన్నానిపల్లి, కోనాపురం, చాబాల, ధర్మపురి గ్రామాలకు మన ప్రభుత్వ హయంలో నీటిని విడుదల చేయుడం జరిగింది. కానీ భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించే విషయంలో ఈ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం మూలాన గడిచిన మూడు సంవత్సరాలుగా నీటిని అందించడంలో విఫలమైన దన్నారు. జీడిపల్లి నిర్వాసితులకు మంజూరైన ఆర్ అండ్ ఆర్ పనులు వైసీపీ ప్రబుత్వం వచ్చాక ఇప్పటివరకు కూడా మొదలు కాలేదు. టీడీపి ప్రభుత్వం వచ్చిన వెంటనే నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.

80 వేల ఎకరాలకు నీరు అందిస్తాం అన్న జగన్ హామీ ఏమైంది. ఉరవకొండ మండలంలోని లత్తవరం, పెన్నానిపల్లి, కోనాపురం..వజ్రకరూరు మండలంలోని చాబాల, ధర్మపురి.. బెలుగుప్ప మండలంలోని గంగవరం, కోనాపురం, నరసాపురం, బ్రాహ్మణపల్లి శ్రీరంగపురం, చెరువులకు మన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే హంద్రీనీవా ద్వారా నీటిని తీసుకురావడానికి చర్యలు చేపడుతాం. 50వేల ఎకరాలలో సాముహిక బిందుసేద్యం (మెగా డ్రిప్) పథకం ద్వార రైతులకు నీరు అందించాలి అనే ఉద్దేశ్యంతో 890కోట్లతో నిలిచిపోయిన పనులను పూర్తి చేసి అగ్రిహబ్చర్ హబ్ గా మారుస్తాం. చేనేత కార్మికుల కొరకు క్లస్టర్ ఏర్పాటుకు చొరవ చూపుతాము.

కొట్టాలపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ మన ప్రభుత్వ హయంలోనే సర్వే పూర్తి అయినది దీని కొరకు చొరవ చూపుతామని వెల్లడించారు.

**ఉరవకొండ ప్రజలకు రుణపడివుంటా**

ఉరవకొండ నియోజకవర్గం పూర్తిగా వ్యవసాయ ఆధారిత ప్రాంతం. పెన్నహోబిళం లక్ష్మి నరసింహ స్వామి ఆలయం, సూర్యదేవాలయం ఉన్న పుణ్య భూమి ఉరవకొండ. అద్భుతాలు సృష్టించే చేనేత కళాకారులు ఇక్కడ ఉన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఈ నియోజకవర్గంలో కృష్ణా, తుంగభద్ర నదులు ప్రవహిస్తాయి. రాష్ట్రమంతా జగన్ ట్రాప్ లో పడినా మీరు మాత్రం జగన్ ట్రాప్ లో పడలేదు. ఉరవకొండ ప్రజలకు నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను అని లోకేష్ తెలిపారు. యువగళం పాదయాత్ర వైసిపి కి అంతిమ యాత్ర అన్నారు. యూత్ పవర్ ఏంటో జగన్ కి చూపించాం. 30 రోజుల పాదయాత్ర పూర్తి అయ్యేసరికి జగన్ కి జ్వరం వచ్చింది. 61 రోజులు పూర్తయ్యే సరికి కాలి నొప్పి వచ్చింది. ఇక 400 రోజులు అయ్యే సరికి ఫ్యాన్ మాడి మసైపోవడం ఖాయం అని వెల్లడించారు. సడన్ గా కాలినొప్పి రావడానికి కారణం ఏంటో తెలుసా? ఆ నొప్పికి రెండు కారణాలు ఉన్నాయి. మొన్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోయిన తరువాత సలహాదారుడు సజ్జల ని ఇంటికి పిలిచి గట్టిగా తన్నాడట. పార్టీ ఓటమిని కొంత మంది వైసిపి ఎమ్మెల్యేలు, ఎంపీలు హైదరాబాద్ లోని ఒక ఫార్మ్ హౌస్ లో సెలబ్రేట్ చేసుకున్నారు అంట. అది తెలుసుకొని హాల్ లో ఉన్న టేబుల్ ని తన్నితే కాలు నొప్పి పెరిగింది అంట అని ఎద్దేవా చేశారు. నేను టెర్రరిస్టుని కాను వారియర్ ని అని ముందే చెప్పా అయినా జగన్ వినలేదు. నన్ను అడ్డుకున్నాడు. కేసులు పెట్టాడు. ఇప్పుడు ప్రజలు జగన్ కి టెర్రర్ అంటే ఏంటో చూపించారు అని పేర్కొన్నారు.

జగన్ ప్రతి స్కీం లోనూ ఒక స్కాం ఉంటుంది. అందుకే ఆయనకి స్కాం మోహన్ అని పేరు పెట్టాను. ఎన్నికల ముందు సంపూర్ణ మద్యపాన నిషేధం అన్నాడు. ఇప్పుడు ఏకంగా జగన్ మద్యం దుకాణాలు తెరిచాడు. ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్, ఆంధ్రా గోల్డ్ లాంటి చెత్త లిక్కర్ తయారు చేసి కోట్లు గడిస్తున్నాడు. లిక్కర్ లో జగన్ ఆదాయం నెలకి 100 కోట్లు. జగన్ ఎంత పాపం చేస్తున్నాడో తెలుసా గత నాలుగేళ్లలో లక్ష కోట్ల రూపాయల విలువైన విషం కంటే ప్రమాదకరమైన లిక్కర్ తాగించాడు. ఒక్కో కేసు లిక్కర్ పై జే ట్యాక్స్ 10 రూపాయలు. 100 రూపాయలు విలువైన మద్యం అమ్ముతుంటే దానికి అవుతున్న ఖర్చు 15 రూపాయలు మాత్రమే. కానీ జగన్ బాదుడు అదనంగా 85 రూపాయలు. ఈ పాపం జగన్ ని ఊరికే వదలదు. ఎన్నికల ముందు టిడిపి నాయకులు ఇసుకను దోచేస్తున్నారు అన్నాడు. అప్పుడు ట్రాక్టర్ ఇసుక వెయ్యి రూపాయలు. ఇప్పుడు స్కామ్ మోహన్ పాలనలో ఇసుక బంగారం అయ్యింది. ట్రాక్టర్ ఇసుక ఐదు వేలు. డబ్బంతా ఏ పందికొక్కులు తింటున్నాయి? ఒక్క ఇసుకలోనే జగన్ ఆదాయం రోజుకి 3 కోట్లు. ఇక ఇంటి స్థలాలు ఒక పెద్ద స్కామ్. భూముల కొనుగోలు. ఆ భూమిని చదును చెయ్యడం, సొంత అనుచరులకు ఆ స్థలాలు కేటాయించడం. ఇళ్ల నిర్మాణం ఇలా ఒక్క ఇళ్ల స్థలాల స్కీం లోనే రకరకాలుగా 25 వేల కోట్ల స్కాం జరిగింది అని వివరించారు. స్కాం మోహన్ కి రెండు బటన్స్ ఉంటాయి. ఒకటి బ్లూ బటన్. రెండోవది రెడ్ బటన్. బ్లూ బటన్ నొక్కగానే మీ అకౌంట్ లో 10 రూపాయలు పడుతుంది. రెడ్ బటన్ నొక్కగానే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుంది.

అది ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 8 సార్లు బాదుడే బాదుడు. ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు. ఇంటి పన్ను బాదుడే బాదుడు. చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్. డీజిల్ ధరలు బాదుడే బాదుడు. నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా పన్నేస్తాడు అని తెలిపారు. స్కాం మోహన్ వాలంటీర్ వాసు ని పంపి గోబెల్స్ ప్రచారం మొదలు పెట్టారు. వాలంటీర్లు మీ ఇంటికి వచ్చి టిడిపి గెలిస్తే సంక్షేమ కార్యక్రమాలు ఆపేస్తారు అని ప్రచారం చేస్తున్నారు. సంక్షేమాన్ని రాష్ట్రానికి పరిచయం చేసిందే టిడిపి బ్రదర్ జగన్. సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన హిస్టరీ నీది స్కాం మోహన్ అని విమర్శించారు.

**యువతను మోసం చేసిన జగన్**

సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన హిస్టరీ నీది స్కాం మోహన్. అన్న క్యాంటీన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్. చంద్రన్న భీమా కట్. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్. ఫీజు రీయింబర్స్మెంట్ కట్. 6 లక్షల పెన్షన్లు కట్. డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం గా స్కాం మోహన్ ని గిన్నిస్ బుక్ లోకి ఎక్కించొచ్చు, స్కాం మోహన్ యువతను చీట్ చేసాడు అని లోకేష్ ధ్వజమెత్తారు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు, ప్రతి ఏటా 6.500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు. గ్రూప్2 లేదు. డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడు. ఖైదీలకు 2 వేల రూపాయల మెస్ ఛార్జీలు ఇస్తుంటే, విద్యార్థులకు మాత్రం వెయ్యి రూపాయలు మాత్రమే ఇస్తున్నాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. జగన్ విశాఖ, అనంతపురం, గుంటూరు లో మూసేసిన స్టడీ సర్కిల్స్ తిరిగి ప్రారంభించడంతో పాటు అన్ని Vలో

చైతన్యరథం

# ప్రణయ్ రెడ్డి భూదందాలు అనంతం



(IV తరువాయి)
జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. మేము అనంతపురం జిల్లాకి అనేక పరిశ్రమలు తీసుకొచ్చాం. జగన్ అనంతపురం కి పీకింది ఎంటి?అని ప్రశ్నించారు. స్కాం మోహన్ మహిళల తాళిబొట్లు తాకట్టు పెడుతున్నాడు.
మద్యపాన నిషేధం తరువాతే ఓట్లు అడుగుతా అన్నాడు. ఇప్పుడు మద్యాన్ని ఏరులై పారిస్తున్నాడు. మహిళల తాళిబొట్లు తాకట్టు పెట్టి 25వేల కోట్లు అప్పు తెచ్చాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సి, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తా అని మోసం చేసాడు అని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చాకా పన్నుల భారం తగ్గిస్తాం. నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చారు. స్కాం మోహన్ రైతుల్ని కోలుకోలేని దెబ్బతీసాడు. స్కాం మోహన్ పరిపాలనలో పురుగుల మందులు పనిచేయవు. జగన్ బ్రాండ్లు ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్. ఆంధ్రా గోల్డ్ కొడితే మాత్రం పురుగులు చస్తాయి. అవి ఏంటో తెలుసా గోల్డ్ మెడల్, ఆంధ్రా గోల్డ్, ప్రెసిడెంట్ మెడల్. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మీటర్లు పెడుతున్నాడు. రాయలసీమ లో 1000 అడుగుల వరకూ బోర్లు వేస్తే కానీ నీళ్లు రావు....మరి కరెంట్ బిల్లు ఎంత వస్తుందో ఆలోచించండి. మీటర్లు రాయలసీమ రైతులకు ఉరితాళ్లు అని హెచ్చరించారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన తరువాత టీని, టమాటో, వేరుశనగ రైతుల్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

**ఉద్యోగులకూ వేధింపులు**

స్కాం మోహన్ ఉద్యోగస్తులను కూడా వేధించాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. హక్కుల కోసం పోరాడిన కానిస్టేబుల్ ప్రకాష్ పై కేసులు పెట్టి వేధించింది వైసిపి ప్రభుత్వం అని ఆరోపించారు. బీసీలకు బ్యాక్ బోన్ విరిచాడు స్కాం మోహన్. పేరుకే బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసారు. నిధులు కేటాయించలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్ కట్ చేసి 16,500 మందిని పదవులకు దూరం చేసాడు. బీసీలను అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల అక్రమ కేసులు బీసీల పై పెట్టాడు. దామాషా ప్రకారం బీసీ ఉపకులాలకు నిధులు, రుణాలు ఇస్తాం. నెల్లూరు జిల్లా చాటగొట్ల లో వైసిపి నేత ప్రభాకర్ ఒక బీసీ వడ్డెర మహిళకు అప్పు ఇచ్చాడు. ఆ డబ్బు తిరిగి ఇవ్వలేదని వివస్త్రను చేసి దూషించాడు. ఆ అవమానం భరించలేక ఆ మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది అని వివరించారు. దళితుల పై వైసిపి పాలనలో దమనకాండ కొనసాగుతూనే ఉంది. డాక్టర్ సుధాకర్ దగ్గర మొదలైంది. ఇప్పుడు డాక్టర్ అచ్చెన్న వరకూ వచ్చింది. ఇసుక అక్రమాలను ప్రశ్నించినందుకు వరప్రసాద్ కి గుండు కొట్టించారు. మాస్క్ పెట్టుకోలేదని కిరణ్ ని కొట్టి చంపారు. జగన్ లిక్కర్ స్కామ్ పై పోరాడినందుకు ఓం ప్రతాప్ కి చంపేసారు. పెద్దిరెడ్డి అవినీతి పై పోరాడినందుకు జడ్జ్ రామకృష్ణ ని హింసించారు అని ఆరోపించారు. ఒక్క కేసులో అయినా దళితుల పై దాడి చేసిన వారికీ శిక్ష పడిందా? అని ప్రశ్నించారు. సుబ్రమ్మాణ్యం అనే దళిత యువకుడిని చంపేసిన ఎమ్మెల్సీ అనంతబాబు కి సన్మానం చేసి ఉరేగించారు. వైసిపి పాలనలో దళితులను చంపడానికి జగన్ స్పెషల్ లైసెన్స్ ఇచ్చారు అని ఆరోపించారు.

**మైనారిటీలకు వేధింపులు**

మైనార్టీ సోదరులకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు. మైనారిటీలను వైసిపి ప్రభుత్వం దారుణంగా మోసం చేసింది. దుల్హన్, రంజాన్ తోఫా వంటి పథకాలు రద్దు చేశాడు. మసీదు, ఈద్గా, ఖబర్ స్తాన్ ల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కేటాయించలేదు. ఆత్మహత్య చేసుకోవడం మైనార్టీలు మహా పాపంగా భావిస్తారు. జగన్ రెడ్డి సీఎం అయ్యాక నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. కేవలం వైసీపీ నాయకుల వేధింపుల వల్లే వాళ్లు ఆత్మహత్య చేసుకున్నారు. ఇబ్రహీం అనే ముస్లిం నేతను నరసరావుపేటలో దారుణంగా నరికి చంపేశారు. పలమనేరులో మిస్బా అనే పదో తరగతి చెల్లిని వైసీపీ నాయకుడు సునీల్ టీసీ ఇప్పించి, బలవంతంగా వేధించడంతో, చదువుకు దూరం చేయడంతో ఆత్మహత్య చేసుకుంది. కర్నూలులో హాజీరాని అత్యాచారం చేసి చంపేశారు. ఆమె తల్లికి కనీసం పోస్టుమార్టం రిపోర్ట్ ఇవ్వకుండా ప్రభుత్వం వేధించింది అని లోకేష్ ధ్వజమెత్తారు. టీడీపీ హయాంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసాం. హజ్ యాత్రకు సహాయం చేసాం. ఆనాడు బీజేపీ తో పొత్తు ఉన్నా మైనార్టీల పై ఒక్క దాడి జరగలేదు, ఒక్క సంక్షేమ కార్యక్రమం ఆపలేదు అని చెప్పారు.

**కేశవ్ ను చూస్తే వైసీపీకి వణుకు**

ఉరవకొండ ఎమ్మెల్యే గురించి కొన్ని విషయాలు మీకు చెప్పాలి. మూడు తరాలకు వారధి పయ్యావుల కేశవ్. మా తాత ఎన్టీఆర్ గారి దగ్గర కేశవ్ రాజకీయ పాఠాలు నేర్చుకున్నారు. మా నాన్న విజనరీ చంద్రబాబుతో కలిసి పనిచేశారు. ఇప్పుడు పెద్దన్నలా నన్ను నడిపిస్తున్నారు. కేశవ్ ని చూస్తే అధికార పక్షానికి వణుకు. ఆయన అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అసెంబ్లీ లో మైక్ కట్ చేస్తున్నారు అని లోకేష్ పేర్కొన్నారు.

# గ్రామసీమలను నిర్లక్ష్యం చేసిన వైసీపీ

**నారా లోకేష్ విమర్శ**



ప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామసీమలను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. పంచాయతీల అభివృద్ధికి నిధులు ఇవ్వకపోగా, స్థానిక సంస్థలకు చెందిన రూ.7,880 కోట్లను ప్రభుత్వం దొంగిలించింది తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా ఉరవకొండ నియోజకవర్గంలోని బ్రాహ్మణపల్లి, గోట్కూరు గ్రామ ప్రజలు బుధవారం లోకేష్ ను కలిసి సమస్యల గురించి విన్నవించారు. బ్రాహ్మణపల్లిలో అంగన్ వాడీ స్కూలు లేకపోవడంతో చిన్నపిల్లలకు పౌష్టికాహారం లేదు. 1 నుంచి 5వతరగతి వరకు పిల్లలు చదువుకునేందుకు ఎలిమెంటరీ స్కూలు లేదు. స్కూలు లేక ఇక్కడి చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బిసి కాలనీలో డ్రైనేజి సౌకర్యం లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. అత్యవసర పరిస్థితుల్లో వైద్యానికి హాస్పటల్ కూడా లేదు. గొట్కూరులోని సర్వే నెం.236లోని జగనన్న కాలనీలో ఇప్పటివరకు ఇళ్లపట్టాలు ఇవ్వలేదు. స్థలయజమానికి కోర్టుకెళ్లి స్టే తెచ్చారు. ఆర్డీఓ, ఎమ్మార్వోలకు చెప్పినా పట్టించుకోలేదు. టిడిపి అధికారంలోకి వచ్చాక మా సమస్యల పరిష్కారానికి కృషిచేయండి.అని వారు లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. నేను పంచాయితీరాజ్ మంత్రిగా ఉన్నపుడు రాష్ట్ర చరిత్రలో ఇదివరకెన్నడూ లేవిధంగా గ్రామాల్లో 25వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు వేయించాను. ప్రతి గ్రామంలో ఎల్ఇడి వీధిదీపాలతోపాటు ఇంటింటికి మరుగుదొడ్డి నిర్మించాం. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోడ్లపై తట్ట మట్టిపోసే దిక్కు కూడా లేదు అని లోకేష్ విమర్శించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గొట్కూరు, బ్రాహ్మణపల్లి వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తాం.అని హామీ ఇచ్చారు.

# మాజీ సైనికులకు ప్రభుత్వ కార్యాలయాల్లో సెక్యూరిటీ అవకాశాలు

**- పరిశీలనకు నారా లోకేష్ హామీ**



టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మాజీ సైనికులకు ప్రభుత్వ కార్యాలయాల్లో సెక్యూరిటీ సిబ్బందిగా నియమించే అంశాన్ని పరిశీలిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. దేశరక్షణకు సేవలందించిన మాజీ సైనికుల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని చెప్పారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం అనంతపురం జిల్లా మాజీ సైనికులు లోకేష్ ను కలిశారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా ఎక్స్-సర్వీస్ మెన్స్ అసోసియేషన్ కు చెందిన ప్రతినిధులు యువనేత లోకేష్ కు సంఘీభావం తెలియజేసి, టోపీ బహుకరించారు. ప్రైవేటు సంస్థల యాజమాన్యాలు భద్రతాసిబ్బందిగా మాజీ సైనికులను కాకుండా పొరుగుసేవల పేరుతో అన్ స్కిల్డ్ యువతను రిక్రూట్ చేసుకొని శ్రమదోపిడీకి పాల్పడుతున్నాయి. ఆవిధంగా ఉద్యోగాల్లోకి తీసుకున్నవారికి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించడం లేదు. ప్రైవేటు సంస్థలు జిల్లాల్లో సైనికసంక్షేమ కార్యాలయాలను నోడల్ ఏజన్సీగా పరిగణించి సీనియారిటీ ప్రాతిపదికను సెక్యూరిటీ సిబ్బందిని తీసుకోవాలి. మహారాష్ట్ర తమిళనాడుల్లో మాదిరిగా జీతాలు కూడా ప్రభుత్వం ద్వారా అందేలా చూడాలి. టిడిపి ప్రభుత్వ హయాంలో కూడేరులో 416మంది మాజీ సైనికులకు ఇళ్లపట్టాలు ఇచ్చారు. అందులో 100 పూర్తయ్యాయి. మిగిలినవాటికి ఆర్థిక స్థోమతలేక ముందుకు వెళ్లలేక పోతున్నాం. మిగిలిన ఇళ్లను పూర్తిచేసేందుకు ప్రభుత్వం సహకారం అందించాలి. మాజీ సైనికులకు ప్రభుత్వోద్యోగాల్లో 2శాతం ఉన్న రిజర్వేషన్ ను 4శాతానికి పెంచాలి. ఉద్యోగ నోటిఫికేషన్ల సమయంలో ఎస్సీ, ఎస్టీలకు మాదిరిగా వేకెన్సీలను నోటిపై చేయాలి. సైన్యంలో 15ఏళ్లకు పైగా సేవలందించిన సుశిక్షితులైన వారికి పోలీసుశాఖలో ప్రాధాన్యత కల్పించాలి. మాజీ సైనికులకు గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాల్లో కూడా రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలి. ప్రతి మాజీ సైనికుడికి స్థానికంగా 5సెంట్ల ఇంటిస్థలం ఇవ్వాలి. మాజీ సైనికులకు ప్రభుత్వం కేటాయించిన భూమి 5సంవత్సరాల తర్వాత ఆటోమేటిక్ గా పట్టాభూమిగా మారేలా జిఓ విడుదలచేయాలి. రాయలసీమ వెనుకబడిన ప్రాంతమైనందున యువకులు వలసలు వెళు _న్నారు. అటువంటి వారికి రిక్రూటింగ్ ఆఫీసు ఒకటి అనంతపురంలో ఏర్పాటుచేయాలి. పేద యువకులకు సైన్యంలో చేరే అవకాశం కోసం ప్రభుత్వమే స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటుచేయాలి.అని వారంతా లోకేష్ కు విన్నవించారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రవ్యాప్తంగా విశాఖతోపాటు పలు ప్రాంతాల్లో మాజీ సైనికుల భూములను కూడా వైసిపి నేతలు కబ్జాచేశారని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ సైనికుల ఇళ్లనిర్మాణానికి సహాయం అందజేస్తామని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.



తెనాలి పట్టణం పాండురంగ పేటలో ముస్లిం మైనార్టీ సోదరుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్



## నాలుగేళ్ల వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం

**- చదలవాడ అరవింద బాబు**

నరసరావుపేట నియోజకవర్గంలో టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధే తప్ప వైసీపీ నాలుగేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ డా??చదలవాడ అరవింద బాబు ధ్వజమెత్తారు.పట్టణంలోని 33 వ వార్డ్ బరంపేట "ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం" నిర్వహించారు.ఈ సంధర్భంగా డా??చదలవాడ మాట్లాడుతూ....ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి దోచుకోవటం,దాచుకోవటం పై ఉన్న శ్రద్ధ నియోజకవర్గ అభివృద్ధి పై లేదన్నారు.నాలుగేళ్ల వైసీపీ పాలనలో అవినీతి,అరాచకాలు, దౌర్జన్యాలు తప్ప నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు.టీడీపీ హయాంలో గ్రామాల్లో సిమెంట్ రోడ్లు.పేదలకు టిట్కో గృహాలు నిర్మించామన్నారు.జగనన్న కాలనీల పేరుతో కమీషన్లు దండుకోవటం తప్ప పేదలకు ఒక్క ఇళ్లు కట్టలేదన్నారు.ఆవాసయోగ్యం కానీ చోట్ల ఇళ్ల స్థలాలు కేటాయించి ఆ స్థలాల చదును పేరుతో వైసీపీ నాయకులు కోట్ల రూపాయలు ప్రజా ధనం కాజేశారని ఆరోపించారు.ప్రతి సంక్షేమ పథకానికి వాలంటీర్ల దగ్గర నుంచి వైసీపీ గ్రామ.మండల స్థాయి నాయకుల వరకు లంచాలు తీసుకుంటున్నారని అన్నారు.దోపిడి పాలనను తరిమికొట్టేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని వచ్చే ఎన్నికల్లో గెలిచేది టీడీపీనేనని చదలవాడ ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు 33 వార్డ్ నారాయణ రెడ్డి,గురుబ్రహ్మం.ఉయ్యూరు వెంకటేశ్వర్లు, బాలయ్య శ్రీనివాసరావు, శాఖమూరి నరసింహారావు, మహా లక్ష్మయ్య, ముప్పాళ్ళ నరసింహారావు.కొలిపాక చంద్రశేఖర్.మోదుగుల సుబ్బారావు.ఆళ్ళ పెద్ద శ్రీను.అద్దేపల్లి కృష్ణ.రాముడు.నర్రా రామకోటి.ఆళ్ళ శివ కోటి.గుంటూరు నాగరాజు. శివ. కబ్బయ్య, అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.



సకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామం మసీదు లో ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్న యువనేత డాక్టర్ కోడెల శివరామ్. ఈ సందర్భంగా గుండ్లపల్లిలో ముస్లిం సోదరుల కోరిక మేరకు ఈద్గా నిర్మాణం కోసం కోడెల చారిటబుల్ ట్రస్ట్ తరపున లక్ష రూపాయలు విరాళం అందించారు.





తెలుగుదేశం పార్టీ పార్లమెంటు జిల్లా అధ్యక్షులు శ్రావణ్ కుమార్ పాదయాత్ర సందర్భంగా ఈరోజు సాయంత్రం పేరేచర్లలో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న కన్నా లక్ష్మీనారాయణ. యరపతినేని శ్రీనివాసరావు, పత్తిపాటి పుల్లారావు, వర్ల రామయ్య తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు.

## రైతులకు అన్యాయం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి: భూమా



నంద్యాల జమ్మలమడుగు జాతీయ రహదారి అలైన్మెంట్ లో రైతులకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునేది లేదని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.నంద్యాల జమ్మలమడుగు జాతీయ రహదారి అలైన్ మెంట్ లోరైతు ప్రయోజనాలు కాలరాసి వైసిపి నేతలు రియల్ ఎస్టేట్ ప్రయోజనం కోసం అలైన్ మెంట్ చేశారని రైతులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో బుధవారం మాజీ ఎం ఎల్ ఏ భూమా ఆ ప్రాంతాన్ని సందర్శించి రైతులకు సమస్యను అడిగి తెలుసుకున్నారు.గతంలో ఇక్కడ 20అడుగుల పొలం రాస్తా వుందని ఈ రస్తాని కలుపుకుని రోడ్ అలైన్ మెంట్ చెయ్యాలని దానివల్ల రైతులు పెద్దగా నష్టం వుండదని రైతులు భూమా కి వివరించారు..జాతీయ రహదారికి ఎగువున దిగువున వైసిపి నేతల రియల్ వెంచర్లు పొలాలు కు మేలు కలిగేలా చిన్న రైతులకు అన్యాయం జరిగేలా అలైన్మెంట్ చేశారని రైతులు భూమా వద్ద వాపోయారు.ఈ సందర్భంగా భూమా మాట్లాడుతూ నంద్యాల లో అధికార పార్టీ నేతలు సామాన్యుడి నడ్డి విరిచే విధంగా సామాన్యులను ఇబ్బంది పెడుతున్నారన్నారు...రైతుల కు నష్టం జరిగే విధంగా కాకుండా జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుని రైతులకు న్యాయం జరిగేలా చూడాలని భూమా డిమాండ్ చేశారు..భూమా వెంట కానాల రైతు నగర్ రైతులు వున్నారు.

## అవినీతి కంపులో పొన్నూరు మున్సిపాలిటీ: ధూళిపాళ్ళ



పొన్నూరు మున్సిపాలిటీ అవినీతి కంపులో కురుకుపోయిందని గ్రామ సచివాలయం నుంచి మున్సిపాలిటీ వరకు ఒక నెట్వర్క్ ఏర్పాటు చేసుకొని ఇంజనీరింగ్ అధికారులు. మున్సిపల్ కమిషనర్లు పెద్ద ఎత్తున దండుకుంటున్నారని వీరికి స్థానిక శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య అండదండలు ఉన్నాయని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం సీనియర్ నేత పొన్నూరు మాజీ శాసనసభ్యుడు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ డిమాండ్ చేశారు. పొన్నూరు నియోజకవర్గంలోని ఇంజనీరింగ్ పనుల్లో జరుగుతున్న అవినీతిపై స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నరేంద్ర కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షం అధికారంలో ఉన్న వారి దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించి బాధ్యులపై చర్యలు తీసుకోకపోగా పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారని అంచనాలకు మించి పనులకు చేస్తూ అవినీతితో సొమ్ము చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. పొన్నూరు మున్సిపల్ లో జరుగుతున్న పనులకు ఉన్నతాధికారుల నుంచి పరిపాలన అనుమతులు ఉండటం లేదని దానిపై ఎవరు సంతకాలు లేకుండా వారికి నచ్చినట్లే అంచనాలు రూపొందించుకుంటూ పెద్ద ఎత్తున సొమ్ము చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఇంజనీరింగ్ మరియు మున్సిపల్ కమిషనర్ తో పాటు స్థానిక శాసనసభ్యుడి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతుందని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. శాసనసభ్యుడి అనుయాయులైన కాంట్రాక్టర్లకు పెద్ద ఎత్తున పనుల్లో అంచనాలు పెంచి అనుచిత లబ్ధి చేకూరుస్తున్నారని. అక్రమ పద్ధతులలో లబ్ధిపొందిన వారి నుంచి సొమ్ము తిరిగి రాబట్టాలని ఆయన కోరారు. 2019-20 సంవత్సరాలలో శాంక్షన్ అయిన పనులను మూడున్నర సంవత్సరాల తర్వాత ఇప్పుడు చేసి పెద్ద ఎత్తున అంచనాలు పెంచుతు న్నారని. ఫలితంగా పొన్నూరు పురపాలక సంఘానికి పెద్ద ఎత్తున నష్టం జరిగిందని ఆయన అన్నారు.



ఉత్తుత్తి సంక్షేమంపేరుతో జగన్ ప్రజల్ని మోసగిస్తున్నాడు. ప్రజలసంక్షేమం అమలు చేయడంలోనైనా, రాష్ట్రాభివృద్ధిలోనైనా చంద్రబాబు కంటే జగన్ ఎప్పుడూ అడుగునే ఉంటాడు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబును గెలిపిద్దాం.

\- పల్లా శ్రీనివాసరావు, టిడిపి అధ్యక్షుడు

## చంద్రబాబుపై మంత్రి సురేష్ విమర్శలు చేయడం సిగ్గుచేటు : గూడూరి ఎరిక్షన్‌బాబు



సొంత నియోజకవర్గంలో నీటి సరఫరా చేసిన వైసీపీ నేతలకు బిల్లు లు చెల్లించటం చేతకాని మంత్రి ఆదిమూలపు సురేష్ చంద్రబాబు నాయుడు పై విమర్శలు చేయటం సిగ్గుచేటు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గూడూరి ఎరిక్షన్ బాబు విమర్శించారు. చంద్ర బాబు నాయుడు సిమెన్స్ లో అవినీతికి పాల్పడ్డారంటూ మంత్రి సురేష్ చేసిన వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సుప్రీం కోర్టులో విచారణ ఎదుర్కొంటున్న మంత్రి సురేష్ చంద్రబాబు నాయు డుపై అవినీతి ఆరోపణలు చేయటం హాస్యాస్పదమన్నారు.

చంద్రబాబు నాయుడుని విమర్శిం చే అర్హత సురేష్ కి లేదు. సురేష్ విద్యాశాఖామంత్రిగా నాడు నేడు పేరుతో వేల కోట్లు ప్రజా ధనాన్ని దోచుకున్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే నాడు నేడు కార్యక్రమంపై విచారణ చేపట్టి ఆయన అవినీతికి వెలికితీస్తామన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గం లో ప్రభు త్వ ఆస్పత్రులు, సచివాలయాల నిర్మాణాలకు ఇచ్చిన ఇసుక ఏమైందో సురేష్ చెప్పాలన్నారు.

## జగ్జీవన్ ఆశయసాధనకు కట్టుబడిన టిడిపి : యనమల



దళితులకు అండగా నిలిచిన బాబు జగ్జీవన్ రామ్ నడవడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు ప్రకటనలో పేర్కొన్నారు. అత్యంత చిన్న వయసులోనే కేంద్ర మంత్రిగా ప్రజలకు సేవలు అందించి పరిపాలన దక్షుడిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. చిన్నతనంలోనే దుర్భరమైన అంటరానితనాన్ని అనుభవించి అంచెలంచెలుగా ఎదిగిన ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని కొనియాడారు. ప్రజలలో ఐక్యత భావాన్ని చేయడానికి కృషి చేశారని ప్రశంసించారు. క్విట్ ఇండియా ఉద్యమంలో జైలు శిక్ష అనుభవించారని, జగ్జీవన్ రామ్ తో తెలుగుదేశం పార్టీకి ఉన్న సాన్నిహిత్యం ప్రజలందరికీ తెలిసిందేనని ఆయన అన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు హైదరాబాదులో జగ్జీవన్ రామ్ పంచలోహ విగ్రహాన్ని ఎన్టీ రామారావు ఏర్పాటు చేశారని ఆయన గుర్తు చేశారు. జగ్జీవన్ రామ్ జీవితం నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## దళితులను కించపరిచేలా కోన రఘుపతి వ్యాఖ్యలు

### - వైసిపి నుంచి సస్పెండ్ చేయాలని వర్ల రామయ్య డిమాండ్



దళితులను కించపరిచేలా మాట్లాడిన కోన రఘుపతిని వైసీపీ నుంచి వెంటనే సస్పెండ్ చేయాలనీ, వైసీపీ పాలన లో దళితులపై అడుగడుగున దాడులు, అవమానాలేనని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఒక ప్రకటన డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ఉపసభా పతి కోన రఘుపతి బాపట్ల పార్లమెంటు నియోజకవర్గం ని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. దళితులకు రాజ్యాంగబద్ధంగా కేటాయించిన స్థానంపై కోన రఘుపతి దళితు లను కించపరిచే వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబే ద్కర్ రాసిన రాజ్యాంగంపై ముఖ్యమంత్రి జగన్‌కి, వైసీపీ ఎమ్మెల్యేలకు ఏమాత్రం గౌరవం లేదు. అందుకే కోన రఘుపతి రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన ఎస్సీ పార్లమెంట్ పై కించపర్చేలా వ్యాఖ్యలు చేశారు. బాపట్ల పార్లమెంటు నియోజక వర్గం ఎస్సీ రిజర్వుడుగా 2009లో వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్ననాడే ఆవిర్భవించింది. రాజ్యాంగబద్ధంగా డీలిమిటేషన్ ద్వారా ఎస్సీలకు కేటాయించబడిన బాపట్ల స్థానం ఎస్సీలకు కేటాయించడం చారిత్రాత్మక తప్పి దం అని ఎలా అంటారు? జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించిన నాటి నుండి రాజ్యాంగ వ్యవస్థలపై దాడి చేస్తూనే ఉన్నారు. జగన్మోహన్ రెడ్డి నియంతృత్వ పోకడలతో పాలన సాగిస్తున్నాడని చెప్పడానికి కోనరఘుపతి వ్యాఖ్యలే నిదర్శనమన్నారు.

# సంక్షేమంపై జగన్ పచ్చి అబద్ధాలు : నక్కా ఆనంద్‌బాబు, కెఎస్ జవహర్



మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి, సంక్షేమంపై పచ్చి అబ ద్ధాలుచెబుతూ, ప్రజలసొమ్ముతో తనసొంత మీడియాలో బూటకపు ప్రకటనలు వేయిస్తూ, దళితులు, గిరిజనులు, బీసీ, మైనారిటీ వర్గాలను మరింతగా మోసగించడానికి ప్రయత్నిస్తున్నాడని టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు, మాజీమంత్రి నక్కాఆనంద్ బాబు తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో బుధవారం ఆయన మాజీమంత్రి కే.ఎస్.జవహర్ తో కలిసి విలేకరులతో మాట్లాడారు. నక్కా ఆనంద్‌బాబు మాట్లాడుతూ 'వైసీపీప్రభుత్వ నాలుగేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలుచేసినట్టు జగన్ చెప్పిన అంకెలు, మాటలు అన్నీ అబద్ధాలే. 5, 6 రోజుల వ్యవధిలో పత్రికల్లో ఇచ్చిన ప్రకటనల్లోనే ప్రభుత్వం అన్నీతప్పుడు లెక్కలు చెప్పిందన్నారు. గడచిన 45నెలల్లో తమప్రభుత్వం ప్రజలకు డీబీటీ, నాన్ డీబీటీ కింద రూ.2లక్షల96వేల148 కోట్లు ఖర్చుపెట్టినట్టు గతవారం పత్రికల్లో జగన్ ప్రకటనలు ఇప్పించాడు. బడ్జెట్లో కేటా యించిన నిధుల్లో కేవలం 31శాతం నిధులు మాత్రమే జగన్ సంక్షేమానికి ఖర్చు పెట్టా డన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.3వేల పింఛన్ ఇస్తానని చెప్పిన జగన్, ప్రమాణస్వీకారం చేసిన రోజునే దశల వారీగా ఏటా రూ.250చొప్పున పెంచుతానని చెప్పి ప్రజలపై తొలిదెబ్బ వేశాడు. జగన్ ప్రభుత్వం మార్చి 25న సాక్షిలో ఇచ్చిన ఫుల్ పేజీ ప్రకటనలో గత 45నెలల్లో 41,77,406 మంది మహిళా లబ్ధిదారులకు అందించి న పింఛన్ మొత్తం రూ.40,094 కోట్లుగా వెల్లడించింది. ఈ ప్రభుత్వ లెక్కల ప్రకారమే సగటున నెలకు జగన్ ఇచ్చిన పింఛన్ కేవలం రూ.2,133 మాత్రమే. మాట తప్పిన జగన్ లెక్క ప్రకారమే పింఛన్ పెంపుదల నెలకు రూ.250 నుంచి రూ.750 ఉండ వలసి ఉండగా ప్రభుత్వ లెక్క ప్రకారమే అది సగటున రూ.133 మాత్రమే. ఇంతకంటే మహామోసం ఏముంటుంది. పేదలంతా ఈ మోసాన్ని గుర్తించి ముఖ్యమంత్రి జగన్ ని గట్టిగా నిలదీయాలని కోరుతున్నామన్నారు. ఇలా ప్రతి పథకంలో అర్హులైన వారికి జగన్ పంగనామాలు పెట్టాడు. సంక్షేమ క్యాలెండర్ పేరుతో జగన్ విడుదలచేసిన సమాచారం మొత్తం పచ్చి అబద్ధాలేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.



టీడీపీ అధికారంలోకి వచ్చినా వాలంటీర్లను తొలగించదని, పనికి తగిన వేతనమిచ్చి, వారి గౌరవాన్ని పెంచుతుందని కే.ఎస్.జవహర్ అన్నారు. "పల్లెల్లో ప్రతి 50ఇళ్లకు ఒకరు, పట్టణాల్లో ప్రతి 100ఇళ్లకు ఒక వాలంటీర్‌ను నియమించిన జగన్ వారితో వెట్టిచాకిరీ కంటే ఘోరమైన పనులుచేయిస్తున్నాడని దుయ్యబట్టారు. వాలంటీర్ వ్యవస్థను రాజ్యాంగేతరశక్తిగా మారుస్తూ, తన కుట్రలకు వారిని వాడుకుంటున్నాడు. జగన్ చెప్పే అర్థ సత్యాలు, అసత్యాలను గోబెల్స్ మాదిరి విషప్రచారం చేయవద్దని వాలంటీర్లను కోరుతున్నామని అన్నారు. జగన్ ఎన్నికల విధుల్లో వాలంటీర్లను వినియోగిస్తూ, వారిని శిక్షార్హుల్ని చేస్తున్నాడు. వాలంటీర్లు ప్రజలకు సేవకులుగానీ, జగన్మోహన్ రెడ్డికో, వైసీపీకో సేవకులుకాదని విమర్శించారు. స్వచ్ఛందంగా ప్రజలకు సేవచేస్తున్నది వాలంటీర్లు అయితే, జగన్‌ని ఎందుకు నమ్మాలి. జగన్‌పై ప్రజలు ఆగ్రహావేశాలతో ఉంటే, దాన్నిచల్లార్చేబాధ్యతను వాలంటీర్లకు అప్పగించాడన్నారు. టీడీపీప్రభుత్వం వచ్చిన వెంటనే వాలంటీర్లకు తగిన గౌరవం ఇచ్చి, జీతాలు పెంచుతుందని, వారిని వెట్టిచాకిరీ నుంచి విముక్తుల్ని చేస్తుందని స్పష్టంచేస్తున్నామన్నారు. 4ఏళ్లుగా వాలంటీర్ల తో గొడ్డుచాకిరీ చేయించుకున్న జగన్, ఇప్పుడువారిపై పెత్తనానికి గృహ సారథుల్ని, కన్వీనర్లను నియమించాడు. బీ.టెక్, ఎమ్.టెక్ చేసిన వారు వాలంటీర్ల ఉద్యోగాలంటూ ఎలాంటి పనులుచేస్తున్నారో వారే ఆలోచించుకోవాలన్నారు. దోపిడీకి ఏదీ అనర్హం కాదన్నట్టు జగన్ రాష్ట్రాన్నే దోపిడీకి కేరాఫ్‌గా మార్చాడు. ఆవభూముల్ని, ద్వీపాల్లోని మట్టిని, గోదావరి పరీవాహక ప్రాంతంలోని విలువైన మట్టిని వైసీపీనేతలు కొల్లగొడుతున్నది నిజంకాదా అని ప్రశ్నించారు. వాస్తవాలు చెప్పకుండా, జగన్‌ని కాపా డటంకోసం వాలంటీర్లు ప్రజలకు అబద్ధాలుచెబితే, వారు కూడా జనంచేతిలో చావుదెబ్బలు తినడం ఖాయమని హెచ్చరిస్తున్నామన్నారు. జగన్ చేస్తున్న అబద్ధపు సంక్షేమంపై ప్రజల్ని నమ్మించే ప్రయత్నంచేయవద్దని వాలంటీర్లను కోరుతున్నాం. ఇళ్ల పట్టాలు, మద్యపాననిషేధం, పింఛన్ పెంపు, రైతురుణమాఫీ, డ్వాక్రారుణమాఫీ అన్నింట్లో జగన్ ప్రజల్ని దారుణంగా వంచించాడని జవహర్ తేల్చిచెప్పారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



భావితరాలకు మహనీయుల జీవిత చరిత్ర తెలియజేయాల్సిన అవసరం ఉంది. వారు చూపిన దారి మన అందరికీ అనుసరణీయమం. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం పని చేసిన మహనీయులు.

– వేగుళ్ళ జోగేశ్వరరావు, ఎమ్మెల్యే

## బాబూ జగ్జీవన్ విగ్రహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు



విశ్వేశ్వరాయపురం లో బాబూ జగజ్జీవన్ రామ్ సంక్షేమ సంఘం వారి అధ్వర్యంలో నిర్వహించిన బాబూ జగజీవన్ రామ్ గారి 115 వ జయంతి కార్యక్రమంలో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు ముఖ్య అతిథిగా పాల్గొని జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కేతా శ్రీనివాస్, గెడ్డం సింహ, హెలీనా హరి కృష్ణ, పాస్టర్ సందెపూడి ఆదాం, జిల్లెళ్ళ బాబు ప్రసాద్, బత్తుల రవీంద్ర, తాడి సత్యనారా యణ, ఉల్లంపర్తి భాస్కరరావు, బన్ను బోగురాజు, కాసు, ఏసురత్నం, కట్టా భగవాన్, కదలి సాయి తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ సేవలు ఆదర్శం : బండారు సత్యానందరావు



స్వాతంత్ర్య సమరయోధులు,భారత తొలి ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ సేవలు ఆదర్శనీయమని టీడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు అన్నారు.జగ్జీవన్ రామ్ 115 వ జయంతిని పురస్కారించుకుని కొత్తపేట రెడ్డప్ప వారి పేటలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సత్యానంద రావు మాట్లాడుతూ ఆయన దేశానికి చేసిన సేవలు ఆదర్శమని,కులాల మధ్య వ్యత్యాసం తగ్గించి,సామాజిక న్యాయం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి బాబూ జగ్జీవన్ రామ్ అని అన్నారు.బడుగుల ఉన్నతి కోసం కృషి చేసి వారి అభివృద్ధికి తోడ్పాడునందించారని తెలిపారు. భారత రాజకీయాలలో సుమారు 50 సంవత్సరాలు సేవలందించి సుస్థిర స్థానాన్ని సంపాదించారని అన్నారు.వివిధ శాఖలలో కేంద్ర మంత్రిగా,ఉప ప్రధానిగా దేశానికి విశిష్ట సేవలు అందించారని,బాబూ జగ్జీవన్ రామ్ జీవితాన్ని నేడు ఆదర్శంగా తీసుకోవలసిన ప్రాముఖ్యత చాలా వుందని సత్యానందరావు అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దేశం గర్వించదగ్గ దళిత ముద్దుబిడ్డ జగ్జీవన్ రామ్



భారతదేశం గర్వించదగ్గ దళిత ముద్దుబిడ్డ బాబూ జగజీవన్ రామ్ అనీ, స్వతంత్ర్య సమరయోధునిగా, సీనియర్ పార్లమెంటేరియన్‌గా ఎన్నో పదవులు అలంకరంచి వాటికి వన్నె తెచ్చిన అతని జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం అనీ, దేశానికి ఆ మహనీయుడు చేసిన సేవలు చిరస్మరణీయమని కాకినాడ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు పేరాబత్తుల రాజశేఖర్ కొనియాడారు. కాకినాడ రూరల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధులు, భారతదేశ మాజీ ఉపప్రధాని బాబూజాగజీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా, ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస బాబా, సీనియర్ నాయకులు శ్రీవాసిరెడ్డి ఏసుదాసు ఆధ్వర్యంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ యువత ఉద్యోగాలు అనే అంశం మీద పెద్దఎత్తున పోరాటం చేస్తుందని,ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉద్యోగాలు కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఇరు మండలాల పార్టీ అధ్యక్షులు సీతయ్య దొర, దేవు వెంకన్న, నాయకులు కాకరపల్లి చలపతి రావు,గుబ్బల అప్పారావు, కరప మండల తెలుగు మహిళా నాయకురాలు కోన వెంకట లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ ప్రధాన కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం : జ్యోతులనెహ్రూ



కాకినాడ జిల్లా జగ్గంపేట రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గోకవరం మండలం సంబంధించిన క్లస్టర్ ఇన్చార్జిలకు, బూత్ కమిటీ ఇన్చార్జిలకు యూనిట్ కమిటీ ఇన్చార్జిలకు గ్రామ పార్టీ అధ్యక్షులకు గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శిలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై శిక్షణ తరగతులు ప్రారంభించారు. శిక్షణాతరగతులకు రాష్ట్ర కార్యాలయం నుండి పరిశీలకులుగా విచ్చేసిన శివ శంకర్, నియోజకవర్గ పరిశీలకులు రామిశెట్టి సత్యనారాయణ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఎన్నికలకు సంవత్సరం కాలం ఉందని ఈ సంవత్సరకాలం క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ కమిటీలు, యూనిట్ కమిటీలు కలిసి ప్రతి 50 కుటుంబాలకు ఒక కుటుంబ సాధికారక సారధి, మహిళా సారథి ఏర్పాటు చేసుకోవాలని ప్రతి ఇంటికి వెళ్లి ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించాలన్నారు. టీడిపికి ఓట్లు పడే విధంగా ప్రతి ఇంటికి తిరిగి మనకు ఓట్లు వచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు.

## బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకం



బాబూజగజ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను తెలుగుదేశం పార్టీ పట్టణపార్టీ అధ్యక్షులు కడియాల రాఘవన్ మరియు పార్టీ నాయకులు స్మరించుకున్నారు. రామచంద్రపురం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో బాబూజగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు.

## జగ్జీవన్ 115వ జయంతి వేడుకల్లో పాల్గొన్న అయితాబత్తుల



అమలాపురం నియోజకవర్గం పేరూర్రు గ్రామంలోని ఇందిరానగర్ కాలనీ లో బాబు జగజ్జీవన్ రాం 115 వ జయంతి వేడుకలో ఆకుమర్తి రమేష్ ఆహ్వానం మేరకు పాల్గొన అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి మెట్ల రమణ బాబు,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి పెచెట్టి చంద్రమౌళి, మండల పార్టీ అధ్యక్షులు మల్లుల పోలయ్య మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## కాజులూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం



కాజులూరు మండలం పల్లిపాలెం గ్రామంలో నియోజకవర్గ ఇన్ ఛార్జ్ రెడ్డి సుబ్రమ్మణ్యం ఆదేశాల మేరకు ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం యూనిట్ ఇన్‌ఛార్జ్ రాయుడు వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగింది. ప్రభుత్వ వైఫల్యాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్ ఛార్జ్ వనుం వీరబ్రహ్మం,బూత్ ఇన్ ఛార్జ్‌లు రాయుడు శ్రావణ్ సతీష్‌కుమార్, కలవల సతీష్ కుమార్, చోడి లోవప్రసాద్ , కాదా బుజ్జి , కాళ్ళ రామకృష్ణ , శీలం కోదండరామ్ , బొక్కా లోవకుమార్ స్వామి ,పేపకాయలనారాయణ రావు(బాబ్జీ), పెంకే నాగేశ్వరరావు , కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం : చినరాజప్ప



వైసీపీ ప్రభుత్వం హయాంలో ప్రజలకు ఇబ్బందులు, సమస్యలు రాష్ట్రంలోని నిరుద్యోగం, మహిళలపై పెరిగిన అఘాయిత్యాలు, అత్యాచారాలు, క్షీణించిన శాంతిభద్రతలు, ధరల పెరుగుదల తప్పా,అభివృద్ధి శూన్యమని, పెద్దాపురం శాసన సభ్యులు నిమ్మకాయల చిన రాజప్ప పేర్కొన్నారు. పెద్దాపురం మండలం సిరివాడ గ్రామంలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని గ్రామంలోని కుటుంబాల వద్దకు వెళ్లి వారి సమస్యలు, కష్టాలను తెలుసుకొని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అంతకు ముందు సిరివాడ గ్రామానికి చేరుకున్నా రాజప్పకు మహిళామణులు హారతులు పట్టి పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో ఆశలను కల్పించి మోసం చేశారు. ఏపీలో టీడీపీనే లేకుండా చేయడానికి జగన్ చేయని ప్రయత్నం లేదు. అన్నింటినీ తట్టుకుని ధైర్యంగా నిలబడ్డాం. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టీడీపీ 160 సీట్లను గెలుచుకోవడం ఖాయం

- అచ్చెన్నాయుడు

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com



నందిగామ పట్టణం గాంధీ సెంటర్ నందు బుధవారం నాడు బాబు జగజీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని పట్టణ తెదేపా కౌన్సిలర్లు,తెదేపా నేతలు,మహిళ నేతలు పార్టీ కార్యకర్తలు అభిమానులతో కలిసి బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య.



ఈరోజు యన్టీఆర్ జిల్లా పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రావు జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జగజీవన్ రావు గారి చిత్రపటానికి ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య, రాష్ట్ర పార్టీ కార్యదర్శి సింహాద్రి కనకాచారి, సీనియర్ దళిత నాయకులు సొంగా రవీంద్ర వర్మ, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు విస్రం డేనియల్ పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.



### కౌలు రైతు కుటుంబానికి రూ లక్ష ఆర్థిక సాయం

పిడుగుపాటుతో మృత్యువాత పడిన పెదకూరపాడు గ్రామ కౌలు రైతు ఏనుగుల నరసింహారావు కుటుంబానికి తెలుగుదేశం పార్టీ కుటుంబం అండగా నిలిచింది.. మృతి వార్త తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కొమ్మలపాటి శ్రీధర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటానని భరోసా కల్పించారు మంగళవారం మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ తెలుగుదేశం కుటుంబ సభ్యులు సమకూర్చిన లక్ష రూపాయలు నగదును మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు ... పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు...కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్, మాజీ ఎంపీపీలు బెల్లంకొండ రామ్ గోపాల్ రావు, గల్లా బాబురావు, నీటి సంఘం మాజీ అధ్యక్షులు వడ్లమూడి అప్పారావు, మాజీ సర్పంచ్ భాష్యం ఆంజనేయులు, మద్దినేని సత్యం, అంద్ర ప్రసాద్, ఏటుకూరి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు



సమానత్వం కోసం కృషి చేసి ప్రజల కోసం జీవితాన్ని సంపూర్ణంగా అంకితం చేసిన మహనీయులు బాబూ జగ్జీవన్ రామ్ అని కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. స్వాతంత్ర్య సమర యోధులు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త బాబు జగ్జీవన్ రామ్ గారి 115వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం నరసరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ చదలవాడ అరవింద్ బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ గారు ఒక పేద కుటుంభంలో జన్మించి తండ్రి స్ఫూర్తితో అహింసా తత్వాన్ని పుణికి పుచ్చుకొని,గాంధీగారితో కలసి స్వాతంత్ర్య ఉద్యమములో పాల్గొన్నారు. కుల వివక్షకు,అంటరానితనం వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేసి, సమసమాజ స్థాపన కొరకు పాటుపడ్డారు. బాబు జగ్జీవన్ రామ్ ఆధునిక భారత నిర్మాతలలో ఒకరు.కేంద్రంలో అత్యధిక కాలం కేంద్ర మంత్రిగా పనిచేసి అనేక శాఖలను సమర్థవంతంగా నిర్వహించి అందరికి ఆదర్శప్రాయుడిగా నిలిచారు.

**విజయవాడ కేశినేని భవన్‌లో ..**

స్వాతంత్ర్యం సమర యోధులు, కుల వివక్షకు వ్యతిరేకంగా తన జీవితాంతం పోరాడిన ఆదర్శ నాయకుడు, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎంపి కేశినేని నాని కార్యాలయం కేశినేని భవన్ లో రాష్ట్ర టిడిపి కార్యదర్శి శ్రీ గన్నె నారాయణ ప్రసాద్(అన్నా) ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి శ్రీ వాసం మునెయ్య,ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీ విస్రం డేనియల్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి శ్రీ పరిశపోగు రాజేష్ అధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించిన టీం టిడిపి విజయవాడ కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతు స్వాతంత్ర సంగ్రామంలో, ఆ తరువాత సాంఘిక దురాచారాలను రూపుమాపడంలో బాబూజీ సేవలను కొనియాడారు. అతి పిన్నవయస్సులోనే చట్ట సభకు ఎన్నికై, దాదాపు 33 ఏళ్ళకు పైగా కేంద్ర మంత్రిగా, భారత దేశ ఉప ప్రధానిగా పాలనపై తనదైన ముద్ర



వేశారని, దళిత జాతి అభ్యున్నతికి అవిరళ కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ చిట్టిబాబు, మైలవరం మాజీ ఏఎంసీ ఛైర్మన్ ఉయ్యూరు.నరసింహారావు,కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, మాజీ కార్పొరేటర్లు కాకు మల్లికార్జున యాదవ్, గండూరు మహేష్, యెదుపాటి రామయ్య , రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ అమానుల్లా, ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు లింగమనేని శివరామ ప్రసాద్, వాసిరెడ్డి ప్రసాద్,దాసరి ప్రభు,కొంగర శ్రీకాంత్, ఎన్టీఆర్ జిల్లా కార్యాలయ కార్యదర్శి సారపల్లి రాధాకృష్ణ, ప్రొఫెషనల్ వింగ్ ఎన్టీఆర్ జిల్లా జనరల్ సెక్రటరీ వసీమ్ అక్రం, తూర్పు,పశ్చిమ మహిళా అధ్యక్షురాలు నాగమణి, సుఖాసి సరిత,విజయలక్ష్మి పలువురు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**జగ్గయ్యపేటలో ..**



దూర దృష్టితో దీర్ఘకాలిక ప్రణాళిక రచనలో తిరుగులేని నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని టీడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలో తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో జగ్గయ్యపేట పట్టణం ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ శాఖ మంత్రిగా పని చేసిన సమయంలో హరిత విప్లవానికి నాంది పలికిన మహోన్నతుడు. కార్మికశాఖ మంత్రిగా కార్మికులు సంక్షేమం కొరకు అనేక చట్టాలు చేసిన మహనీయుడు.

- ముత్తుముల అశోక్ రెడ్డి, గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్



## సమాజం కోసం పోరాడిన ప్రతి ఒక్కరూ అమరజీవులే: అబ్దుల్ అజీజ్



మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇంఛార్జి అబ్దుల్ అజీజ్ ఘన నివాళులు అర్పించారు. అనంతరం వేదయపాలెం సెంటర్లో గల ఆయన విగ్రహానికి రాష్ట్ర కార్యదర్శి జెన్నీ రమణయ్య ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. అంతరం విగ్రహ ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మీడియా తో మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సామాన్య కుటుంబంలో జన్మించిన వారని స్వలాభం కోసం కాకుండా సమాజహితం కోసం పోరాడిన మహోనుభావులని అన్నారు. నేటి ప్రపంచం అందుకు భిన్నంగా ఉందని మన అన్న స్వార్థంతో ముడిపడి ఉందని అన్నారు. సమాజం కోసం పోరాడిన ప్రతి ఒక్కరూ అమరజీవులేనని ఎన్ని వేల సంవత్సరాలు గడిచిన వారి గురించి మాట్లాడుకుంటూనే ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో రాజానాయుడు, పెంచల్ నాయుడు, నన్నే సాహెబ్, జలదంకి సుధాకర్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి



కొండాపురం మండల పార్టీ కార్యాలయంలో డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు మండల పార్టీ అధ్యక్షుడు మామిళ్ళపల్లి ఓంకార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసన సభ్యులు శ్రీ బొల్లినేని వెంకట రామారావు , మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ చెంచల్ బాబు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొల్లినేని వెంకట రామారావు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా, సమసమాజ నిర్మాణం కోసం పోరాడిన నిత్యకృషివలుడు, మూడు దశాబ్దా లపాటు కేంద్రమంత్రిగా విశేష సేవలందించిన తొలి దళిత ఉపప్రధాని డా.బాబుజగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ మహా నీయుని సేవలు స్మరించుకుంటూ..వారి స్మృతికి ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తదితర నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త బాబు జగజ్జీవన్ రామ్



కోవూరు తెలుగుదేశం పార్టీ నియోజవర్గ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. టిడిపి కోవూరు నియోజకవర్గ ఇన్చార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి సూచనల మేరకు, కోవూరు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు చెరుకూరి మహేష్ ఆధ్వర్యంలో సామాజిక సమానత్వంపై అలుపులేని పోరాటం సాగించిన స్వతంత్ర సమరయోధుడు గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోవూరు మండల టిడిపి అధ్యక్షులు ఇంతామల్లారెడ్డి నాయకులు బాలరవి, దారా విజయబాబు, కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి,కొల్లారెడ్డి సునీల్ రెడ్డి,ఇలపాక రమేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు జగజ్జీవన్ రామ్



కావలి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం స్వర్గీయ డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 116వ జయంతి కార్యక్రమం కావలి పట్టణ ట్రంక్ రోడ్ లోని పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి అమర్ రహే బాబు జగజ్జీవన్ రామ్ అంటూ నినాదాలు చేస్తూ ఆయనకు ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయులని 1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నారని, మన దేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో ఆయన చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. భారత దేశ ఉప ప్రధాన మంత్రిగా చేసిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కావలి నియోజక వర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు దావులూరి దేవకుమార్, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించన గొప్ప వ్యక్తి : నక్కా ఆనంద్‌బాబు



భారత వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించడంలో, కార్మిక చట్టాలను రూపొందించడంలో ఆయన పాత్ర కీలకమైనదని మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు అన్నారు. భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామంలో బాబూజగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చిత్రపటానికి మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు నివాళులు అర్పించారు.ఆయన మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. దళితులు,బీసీలు, అణచివేతకు గురైన వర్గాల అభివృద్ధి, హక్కుల సాధనకు నిరంతరం పోరాటాలు, కార్మికోద్యమా లను నడిపారన్నారు. కుల రహిత సమాజం కోసం తన జీవితాంతం కృషి చేసిన ఆదర్శ నాయకుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని కొనయాడారారు. భట్టిప్రోలు మండల, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి స్ఫూర్తితో అహింసా తత్వాన్ని పుణికి పుచ్చుకున్న జగ్జీవన్ రామ్: దామచర్ల జనార్ధన్



జగ్జీవన్ రామ్ ఒక పేద కుటుంబంలో జన్మించి తండ్రి స్ఫూర్తితో అహింసా తత్వాన్ని పుణికి పుచ్చుకొని,గాంధీతో కలసి స్వాతంత్ర్య ఉద్యమంములో పాల్గొన్నారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఈరోజు ఒంగోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ కుల వివక్షకు, అంట రానితనం వ్యతి రేకంగా అనేక పోరాటాలు చేసి, సమసమాజ స్థాపన కొరకు పాటుపడ్డారన్నా రు. బాబు జగ్జీవన్ రామ్ ఆధునిక భారత నిర్మాతలలో ఒకరు.కేంద్రంలో అత్య ధిక కాలం కేంద్ర మంత్రిగా పనిచేసి అనేక శాఖలను సమర్థవంతంగా నిర్వ హించి అందరికి ఆదర్శప్రాయుడిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో చుండి శ్యాము, గొల్లపూడి బాబురావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాజీ దళిత ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సంధర్భంగా టంగుటూరు మండల కేంద్రంలోని విగ్రహాలకు, పంచాయితీ కార్యాలయం నందు చిత్రపటానికి మరియు అరుంధతి నగర్ నందు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కొండపి శాసనసభ్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య మండల టిడిపి నాయకులు తదితరులు.

## యర్రగొండపాలెంలో జగ్జీవన్ రామ్ జయంతి



యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు స్వతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

# రాయలసీమ

చైతన్యరథం
https://www.telugudesam.org/



'నీ గుర్రాల కోటలో డ్రోన ఎగిరితే ఎందుకంతలా ఉలిక్కి పడుతున్నావ్..?' ఎక్కడ తన అవినీతి అక్రమాలు బయటపడతాయోనని ఎమ్మెల్యే కేతిరెడ్డికి భయం పట్టుకుంది. నీకు వందల ఎకరాలు ఎక్కడి నుంచి వచ్చాయి?

– పరిటాల శ్రీరామ్, ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com



నారా లోకేష్ బాబు గారితో కలసి యువగళం పాదయాత్రలో పాల్గొన్న డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి. ఈ రోజు (అనంతపురం) నారా లోకేష్ బాబు చేస్తున్నా యువగళం పాదయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బిసి జనార్దన్ రెడ్డి, మాజీ బుడ్డా రాజశేఖరరెడ్డి, డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి, రాయలసీమ జిల్లా నాయకులు.



తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన తిరుపతి కి అనే కార్యక్రమం 26 వ డివిజన్ నందు గురువారెడ్డి హై స్కూల్, నవాబ్ పేట నందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యరామంలో భాగం గా సుగుణమ్మ గారు ఇంటింటికీ వెళ్ళి పెంచిన విద్యుత్ చార్జీలు ఉపడి లేకపోవడా, ఇసుక, కాలనీ వసూలు పడుతున్న కష్టాలు డ్రైనేజ్ సమస్యలు మరియు పెరిగిన దరలు గురించి స్వయంగా తెలుసుకోవడం జరిగినది. ప్రజలు అంధరు కూడా నారా చంద్ర బాబు నాయుడుని మళ్ళీ ముఖ్య మంత్రి కావాలని కోరుకుంటున్నారని తెలపడం జరిగినది. ఈ కార్యక్రమానికి క్లస్టర్ ఇంచార్జి పులిగోరు మురళీకృష్ణ రెడ్డి, యూనిట్ ఇంచార్జి మునిరామయ్య, డివిజన్ అధ్యక్షులు గంజి సుధాకర్ రెడ్డి,నగర ప్రధాన కార్యదర్శిమహేష్‌యాదవ్,ఆర్.సి.మునికృష్ణ,విజయ,ముని శంకర్, మహబూబ్ బాషా,రాజా తదితరులు పాల్గొని ఈ కార్యక్రమంను జయప్రధం చేశారు.



కుల రహిత సమాజం కోసం పాటుపడిన బడుగు, బలహీన వర్గాల నేత, దేశ మాజీ ఉప ప్రధాని, దేశ స్వాతంత్రం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టి ఇంచార్జ్ హెలెన్ హేమలత . హెలెన్ హేమలతతో పాటు సత్యవేడు మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మరియు క్లస్టర్ ఇంచార్జ్ పరమశివమ్ (బాషా), నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ముందుకెళ్తాం: టిడిపి నాయకులు



దేశంలో కుల వివక్షతను దూరం చేసి అన్ని కులాల వారు సమానమేనన్న గొంతెత్తి చాటిన బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ఆయన స్ఫూర్తిని కొనసాగిస్తామని తెదేపా నాయకులు అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలో గల జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాలతో తెదేపా శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు బాబు జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని విలేకరులతో మాట్లాడుతూ దేశంలోనే ఒక మంచి స్ఫూర్తి దాయకమైన నాయకులలో ఒకరైన జగ్జీవన్ రామ్ గారు దేశానికి చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని అతిపిన్న వయసులోనే ఆయన భారతదేశ మొట్టమొదటి కేంద్ర క్యాబినెట్లో స్థానం సంపాదించి నిర్విరామంగా 42 సంవత్సరాలు కేంద్ర మంత్రిగా పనిచేసిన ఏకైక వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన నాయకత్వంలో భారతదేశం మరింత ముందుకెళ్లిందని అటువంటి బాబు జగ్జీవన్ రామ్ జయంతిని జరుపుకోవడం సంతోషదాయకమని ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు అన్నారు. నారాచంద్రబాబు గారి నాయకత్వంలో తెలుగుదేశంపార్టీ బాబు జగ్జీవన్ రామ్ గారి స్ఫూర్తి ఆశయాలను తప్పకుండా కొనసాగిస్తామని ప్రజలు మన్నలను పొందుతామని ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు.



శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర తెలుగుదేశం పార్టీ కార్యాలయం బాలాజీ నగర్ లో ఘనంగా బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ శ్రీ బాబు జజగ్జీవన్ రాం ఒక యుగ పురుషుడు స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త బాబూజీగా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు.1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి గారు,పట్టణ అధ్యక్షుడు మనోహర్, మడకశిర మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ ఉమాశంకర్,మాజీ మునిసిపల్ చైర్మన్ సుబ్బారాయుడు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, డాక్టర్ సెల్ అధ్యక్షుడు కృష్ణమూర్తి,పట్టణ ప్రధాన కార్యదర్శి పుల్లయ్య చౌదరి, మడకశిర మండల ప్రధాన కార్యదర్శి కోట్ల రంగే గౌడ, క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు, కురుబ సాధికారిక కన్వీనర్ లాయర్ గోవిందప్ప, తదితరులు మడకశిర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



జమ్మలమడుగు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మొదటగా "" బాబు జగ్జీవన్ రామ్ "" గారి జయంతి సందర్భంగా వారికి ఘన నివాళు లు అర్పించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ""చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి గారు"" కోర్టు ఎదురుగా ఉన్న బాబు జాగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాల వేసి, అనంతరం భూపేష్ రెడ్డి గారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధునిగా, సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన, విప్లవ యోధుడుగా,భారత తొలి ఉప ప్రధానిగా, సమసమాజ స్థాపనకై కృషి చేసిన కృషీవలుడు " బాబు జగ్జీవన్ రామ్ " గారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎమ్మార్పీయస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఎన్ని రోజులు ప్రజలను మోసం చేస్తావ్ జగన్: శ్రీనివాసులురెడ్డి



ఎమ్మెల్యేలు ఎక్కడ పారిపోతారేమోనని సిఎం జగన్మోహన్ రెడ్డి వర్క్ షాపు పెట్టుకున్నారు. సిఎం జగన్మోహన్ నాలుగు సంవత్సరాలో ఏడున్నర లక్ష కోట్ల అప్పులు చేసి కూడా ఒకటవ తేది జీతాలు ఇచ్చే పరిస్థితి నుంది బయటకు రాలేకపోతున్నారని టీడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి అన్నారు. నిన్న 6వేల 500 కోట్ల రూపాయలతో ఆసరా అనే కార్యక్రమాన్ని బటన్ నొక్కి ప్రారభించి గొప్పలు చెప్పుకుంటున్నారు. ఈరోజు కూడా పూర్తి స్థాయిలో ఆసరా పథకం అందని పరిస్థితి. ఎన్ని రోజులు ప్రజలను మోసం చేస్తారనీ సిఎం జగన్మోహన్ రెడ్డినీ ప్రశ్నించారు. అత్తారింటికి కొత్త అల్లుడు వచ్చినట్లు సిఎం జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తేనే వాలంటరీ ఉద్యోగాలు ఇచ్చి, ఎన్నికల హామీలన్నీ నెరవేర్చారనీ సంబరాలు చేసుకుంటున్నారు. ఈ నాలుగు సంవత్సరాల్లో నిరుద్యోగులకు ఎన్ని ఉద్యోగాలు, ఎన్ని నోటిఫికేషన్లు విడుదల చేశారో చెప్పాలి. ఏప్రిల్ 1 తేది శుభమా అని కొత్త ఆర్థిక సంవత్సరం మొదలైతే సిఎం జగన్మోహన్ రెడ్డి మాత్రం అప్పులతో మొదలు పెట్టారని అన్నారు.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, అణగారినవర్గాల ఆశాజ్యోతి, దివంగత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారి జయంతి. సమాజంలో ప్రతి ఒక్కరూ ఆ మహనీయుడిని స్ఫూర్తిగా తీసుకోవాలి.

- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి





# టిడిపి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి

రాష్ట్రవ్యాప్తంగా టీడిపి ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని, సంఘసంస్కర్త, అణగారిని వర్గాల ఆశాజ్యోతి, స్వతంత్ర సమరయోధులు బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు. పలు కూడలిలలో విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఎర్రగొండపాలెంలో...

స్వతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి చేసిన సేవలు తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుబ్బారావుతో పాటు టీడిపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

లింగసముద్రం టిడిపి కార్యాలయంలో....

భారతీయ దళిత వర్గాల పెన్నిధి, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతిని లింగసముద్రం మండలంతెలుగుదేశం పార్టీ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూరి మెట్ల మాల్యాద్రి, మండల తెలుగు యువత అధ్యక్షుడు అడప రంగయ్య, మండల క్లస్టర్ ఇంచార్జ్ బొల్లినేని నాగేశ్వరరావు, నెల్లూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధిఅంగులూరి కొండయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తాళ్లూరి ముసలయ్య, మండల ఉపాధ్యక్షుడు నారి బోయిన నారాయణ, మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బోడే సురేష్, లింగసముద్రం గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలంకి ప్రసాద్, మండల ట్రెజరర్ ఆడపా నరసయ్య, మండల రైతు సంఘం అధ్యక్షుడు మద్దెల రామారావు, కామినేని ప్రసాదు, కిలారి వెంకటేశ్వర్లు, కిలారి కొండయ్య సయ్యద్ రఫీ , ముప్పరాజు వెంకటేశ్వర్లు, పొంగ పోల్ రెడ్డి , జి. కొండప నాయుడు, ఏ. రంగయ్య , జడ అబ్రహం, గొల్లపల్లి వెంకటేశ్వర్లు, మార్తాటి రవి, కన్నేపల్లి సురేష్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

వేంపల్లెలో...

వేంపల్లె పట్టణంలో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ మండల కన్వీనర్ ఎస్. రామమునిరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రామమునిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భారత దేశ ఉప ప్రధానిగా ఎన్నో సేవలు అందించారని తెలిపారు. అలాగే స్వాతంత్ర్య ఉద్యమంతో పాటు కేంద్ర ప్రభుత్వంలో అనేక పదవులు చేపట్టి దళితుల అభ్యున్నతికి పాటు పడ్డారన్నారు. ఇలాంటి స్ఫూర్తిదాయకమైన నేతల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆర్ వి రమేష్, పాపిరెడ్డి, తెలంగాణ వలి, వెంకటయ్య ఈశ్వరయ్య డక్కా రమేష్, యుగంధర్, వెల్డింగ్ బాషా, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో...

స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత హక్కుల పరిరక్షకుడు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న బిరుదును ప్రకటించి గౌరవించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు. మాజీ కేంద్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఎమ్మిగనూరులోని కోట్ల క్యాంపు కార్యాలయం నందు బాబు జగ్జీవన్ రామ్ 115వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ, 1908 ఏప్రిల్ 5న బీహార్ రాష్ట్రం, షాబాద్ జిల్లా, చాంద్వా గ్రామంలో, నిమ్న జాతి కులంలో జన్మించిన జగ్జీవన్ రామ్ బాల్యం నుంచే దేశభక్తిని పుణికి పుచ్చుకొని జాతీయోద్యమమైన స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని పరాయి పాలకులతో పోరాడిన గొప్ప స్వాతంత్ర సమరయోధుడని కొనియాడారు. కేంద్రంలో అనేక కీలక శాఖలకు మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా, దేశానికి ఉప ప్రధానిగా సేవలు అందించి దేశ సమగ్రతకు, అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన పరిపాలనా దక్షుడని తెలిపారు. ఇలాంటి మహోన్నత నాయకుడికి భారతరత్న బిరుదును ప్రకటించి గౌరవించాలని కోరారు.

నాగులపల్లిలో

నాగులపల్లి గ్రామపంచాయతీలో తెలుగుదేశం పార్టీ సీనియర్ దళిత నాయకుడు డొక్కా దేవుళ్ళు ఆధ్వర్యంలో మునగపాక మండల దేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు క్యాంప్ కార్యాలయం నందు భారత దేశ స్వాతంత్ర్య పోరాట యోధుడు, దళితుల చైతన్యానికి అసమాన కృషి చేసిన మహా మనిషి బాబు జగజ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. టీడీపీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దొడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషమని 40 సంవత్సరాలు పాటు భారతదేశ రాజకీయ వ్యవస్థలో ఉప ప్రధానిగా మరియు వివిధ మంత్రిత్వ శాఖలలో పనిచేసి భారతదేశ ఔన్నత్యాన్ని అభివృద్ధిని ప్రగతి పదం లో నడిపించడంలో ఆయన సేవలు మరువలేవన్నారు.







## బీసీ కులాలను మభ్య పెడుతున్న వైసీపీ

వాల్మీకి బోయలను ఎస్టీ రిజర్వేషన్ కల్పిస్తూ వైసీపీ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం కేవలం బోయలను మోసగించేందుకు ప్రవేశపెట్టిన బిల్లు మాత్రమేనని తెలుగు యువత అధికార ప్రతినిధి అటికెల గుండు సురేంద్ర అన్నారు. గతంలోనే తెలుగు దేశం ప్రభుత్వం ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్ కారెం శివాజీ, ఇచ్చిన నివేదిక ఆధారంగా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరిగిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీకి ఎదురు దెబ్బతగలడంతో మోసపూరిత తీర్మానాలు చేస్తున్నారన్నారు.

## ఘనంగా యాలగిరి దొరస్వామి జన్మదిన వేడుకలు



మదనపల్లి మండలం దేవతా నాగర్‌లో గల రాజంపేట పార్లమెంట్ టీడీపీ కార్యాలయంలో బుధవారం యాలగిరి దొరస్వామి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు టీడీపీ బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిది గుత్తికొండ త్యాగరాజు, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు సురేంద్ర యాదవ్, తెలుగు రైతు రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి రాట కొండ మధుబాబు, మాజీ సర్పంచ్ పఠాన్ ఖాదర్ ఖాన్, బాబ్ జాన్, పూల మురళి, పెద్ద మండ్యం ప్రసాద్, అరుణ్ తేజ తో పాటు పలువురు హాజరయ్యారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి దొరస్వామి నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పూలమాలతో సన్మానించారు.

# సంపాదకీయం



## పంచాయతీ నిధులు సర్కార్ స్వాహా

వైసిపి పాలనలో అన్ని వ్యవస్థల మాదిరిగానే పంచాయతీరాజ్ సంస్థలు కూడా చిన్న భిన్నమయ్యాయి. ముఖ్యంగా జగన్ ప్రభుత్వం గ్రామపంచాయతీలను నిలువునా ముంచేసింది. స్థానిక సంస్థలకు వచ్చిన నిధులను ఇతర అవసరాలకు వాడుకోవడంతో గ్రామపంచాయతీలు వట్టి పోయాయి. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలో ఆర్థిక సంఘం నిధులు ఖర్చు చేయకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం యూసీలు సమర్పించలేకపోయింది. దీనితో 2022-23 సంవత్సరానికి రావాల్సిన ఆర్థిక సంఘం నిధులు రూ.2010 కోట్లు ఇవ్వకుండా నిలిపి వేసారు. ఈ నిధులు నెలాఖరులోపు రాకపోతే ఇక ఆశ వదులుకోవాల్సిందే అని అధికార యంత్రాంగం అంటున్నది. గ్రామపంచాయతీలకు 2019-20 సంవత్సరానికి రూ. 2118 కోట్లు, 2020-21 సంవత్సరానికి రూ. 1837 కోట్లు, 2022 సంవత్సరానికి రూ.1917 కోట్లు రాష్ట్ర సర్కార్ వాడేసుకోవడం వల్ల పంచాయతీలు కేంద్రం దృష్టిలో బ్లాక్ లిస్టులో పడ్డాయని అంటున్నారు. దీంతో పాటు మరొక ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయకపోవడంతో కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది నిధులు విడుదలకు మెలిక పెట్టిందని చెబుతున్నారు. ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేసేదాకా నిధులు ఇవ్వబోమని కేంద్ర అధికారులు చెప్పినట్లు సమాచారం. దీనితో సర్పంచ్‌ల మీద బండ పడింది. తాగునీటి అవసరాలకు సైతం తమ జేబులో నుంచి డబ్బు ఖర్చు చేయాల్సిన వస్తుందని సర్పంచ్‌లు లబోదిబోమంటున్నారు. గ్రామ పంచాయతీల నిధులు పంచాయతీలకు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్‌లు పార్టీలకతీతంగా పోరు బాట పట్టేరు. సొంత పార్టీ సర్పంచ్ లే నిరసనలు తెలిపిన జగన్ సర్కార్ పట్టించుకోలేదు. రాష్ట్రంలో పోరాటాలు చేసి అవమానాల పాలైన సర్పంచులు కేంద్రం గడప తొక్కి తమ వేదనను వెళ్ళగక్కారు అయినా వైసీపీ సర్కార్ స్పందించకపోవడంతో కొంతమంది సర్పంచులు హైకోర్టును కూడా ఆశ్రయించారు. అధికారపక్షం, ప్రతిపక్షాలకు చెందిన సర్పంచ్‌లు వేరు వేరు సంఘాలు పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వంతో పోరాటాలకు దిగారు. ఇక్కడ కూడా వైసిపి పెద్దలు విభజించు పాలించు విధానాన్ని తెరపైకి తెచ్చింది. 175 నియోజకవర్గాల నుంచి ఒక్కొక్క సర్పంచ్‌ని పిలిపించుకొని వైసీపీకి అనుబంధంగా మరో సర్పంచ్‌ల సంఘాన్ని ఏర్పాటు చేసింది. దీనితో వైసిపిపై సానుభూతితో ఉన్న సర్పంచ్‌లు సైతం మండిపడుతున్నారు. ఇప్పటి వరకు ఈ సర్కారుకు వంతపాడమని, ఇక నుంచి గ్రామాల్లో తడాఖా ఏమిటో చూపిస్తామని హెచ్చరిస్తున్నారు. గ్రామ పంచాయతీల నిధులు సర్కార్ నుంచి రాబట్టే వరకు వెనుకాడేది లేదని సర్పంచ్‌ల సంఘాలు పట్టుదలతో ఉన్నాయి. గ్రామపంచాయతీల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక్క పైసా విడుదల చేయకపోగా కేంద్రం నుంచి వచ్చిన ఆర్థిక సంఘం నిధులను యథేచ్ఛగా వాడేసుకుంటుంది. ఆర్థిక సంఘం నిధులు తమకు అందడమే లేదని సర్పంచ్‌లు గగ్గోలు పెడుతున్నారు. ఈ నాలుగేళ్లలో ఏపీలోని గ్రామ పంచాయతీలకు రూ.7659 కోట్ల రూపాయలు ఇచ్చినట్టు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజ్యసభ సాక్షిగా ఇటీవల చెప్పారు. అయితే పంచాయతీ ఖాతాలో మాత్రం ఆ డబ్బులు కనిపించడం లేదని, సి ఎఫ్ ఎం ఎస్ అకౌంట్లో జీరో బ్యాలెన్స్ చూపెడుతున్నాయని సర్పంచ్‌లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంటే ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వం వాడేసుకుందన్న విషయం అక్షరాల సత్యమన్న మాట.

## భవిష్యత్ లేకుండా చేసి ఇంకా జగనన్నేమా భవిష్యత్ ఎక్కడ?

జగనన్నే మా భవిష్యత్ అంటూ వైసిపి ప్రభుత్వం మరో దగా కోరు కార్యక్రమాన్ని చేపట్టింది. వైసీపీ కార్యకర్తల ద్వారా ప్రతి ఇంటికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాలను ప్రజలకు తెలియజేస్తారట.ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో మొత్తం 1 కోటీ 60 లక్షల కుటుంబాలకు విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రజలకు అందించిన సంక్షేమం, పాలన విధి. విధానాల తేడాను.జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తేడా ను ప్రజలకు తెలియ జేస్తారట. మా నమ్మకం నువ్వే జగన్ అనే ప్రచార నినాదం ప్రజల నుంచి వచ్చిందని సృష్టించారు.ఆ నినాదాన్ని ఈ కార్యక్రమంలో ప్రధానాంశంగా చేర్చి ప్రజలను మాయచేసేందుకు బయలు దేరుతున్నారు.గతంలో ఏ ముఖ్యమంత్రి ఇన్ని వైఫల్యాలను చూవిచూడలేదు. గడప గడపకు వైసీపీ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, మంత్రులను ప్రజలు అడుగడుగునా నిలదీశారు. ప్రజా ప్రతినిధులు తిరిగి ముఖం చూపించలేక ఈ కార్యక్రమానికి వాలంటీర్లను పంపిస్తున్నారు.జగనన్నే మా భవిష్యత్ అంటూ దగా చెయ్యాలని చూస్తున్నారు. ప్రచార ఆర్భాటమే తప్ప ప్రజలకు ప్రయోజనం ఏమీ లేదు. నమ్మకానికే బ్రాండ్ అంబాసిడర్ అని ఊదరగొట్టారు. కానీ మోసాల కు,అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ గా మిగిలి పొయ్యారు జగన్ రెడ్డి. మీ వికారాలు,విన్యాసాలు ప్రజలు అర్థం చేసుకోలేనంత అమాయకులు కాదు.ప్రజల్లో గుండెల్లో నిలిచే విధంగా పరిపాలించాల్సిన జగన్ రెడ్డి వారి గుండెల్లో గునపాలు దింపారు. ఇంకా మీ పగటి వేషాలను,మీ జిమ్మిక్కులను నమ్మిజనం ఓట్లు గుమ్మరిస్తారుఅని భ్రమించకండి. ఎన్నికల గాలి వాన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు ప్రజలు. తన ప్రభుత్వానికి చరమ గీతం పాడేందుకు ప్రజలు సిద్ధపడ్డారన్న విషయం జగన్ ప్రభుత్వానికి అర్థం అయింది. అందుకే మరోసారి మోసం చేసేందుకు మా నమ్మకం నువ్వే జగన్ అనే పేరుతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.కానీ జగన్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు మరోసారి మోసపోవడానికి సిద్ధంగాలేరు. ప్రజలు మెచ్చి, నచ్చి మా నమ్మకం నువ్వే అని వారి నుంచి స్పందన రావాలి. కాని జగన్ రెడ్డే తనను నమ్మండి. నమ్మండి అని ప్రజలను ప్రాథేయపడుతున్నారు. కానీ ఏ వర్గాన్ని,ఏ రంగాన్ని బాగు చేశారని మిమ్మల్ని ఇంకా నమ్మాలి? తెలుగుదేశం ప్రభుత్వానికి,వైసిపి ప్రభుత్వానికి తేడా చూపిస్తామని బయలు దేరింది వైసిపి ప్రభుత్వం. కానీ తెలుగుదేశం ప్రభుత్వానికి - వైసిపి ప్రభుత్వానికి భూమికి - ఆకాశానికి ఉన్నంత దూరం వుంది. కుప్పకూల్చిన రాష్ట్రాన్ని పునాదుల నుంచి నిర్మించింది తెలుగుదేశం కాగా, విధ్వంసం చేసి వికృతానందం పొందింది వైసిపి. ఆదాయం పెంచి ఆస్తులు కల్పించింది టీడీపి కాగా, ఆదాయం పెంచ చేతకాక ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసి అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి దివాళా అంచుకు చేర్చిన ఘనత వైసిపిది.అన్ని రంగాలను అభివృద్ధి చేసి రెండంకెల వృద్ధి రేటు తెలుగుదేశం ప్రభుత్వం సాధించగా, అసమర్థ పాలనతో అన్ని రంగాలను నేలమట్టం చేసి రాష్ట్రాన్ని మైనస్ గ్రోత్ లోకి నెట్టింది వైసిపి. తెలుగుదేశం మిగులు విద్యుత్ సాధించి కరంట్ కోతలు లేని రాష్ట్రాన్ని మీకు అప్పగిస్తే,విద్యుత్తు వ్యవస్థను సంక్షోభం లోకి నెట్టి రాష్ట్రాన్ని అంధకారం చేసిన ఘనత వైసిపి ది.ఐదేళ్లు విద్యుత్తు చార్జీలు పెంచకుండా పాలించింది తెలుగుదేశం. వైసిపి ప్రభుత్వం నాలుగేళ్లలో ఏడూ సార్లు విద్యుత్తు చార్జీలు పెంచి రూ 16 వేలకోట్ల భారం మోపింది.మరో సారి పెంచడానికి సిద్ధబడింది. అయిదేళ్ల లో తెలుగుదేశం రూ 67 వేలకోట్లు ఖర్చుచేసి సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి. పట్టిసీమ నిర్మించి నదుల అనుసంధానం చేసి.70 శాతం పోలవరం పూర్తిచేస్తే,ఆ ప్రాజెక్టులను మోండి గోడలుగా మిగిల్చింది వైసిపి. ప్రజావేదిక నిర్మించింది తెలుగుదేశం కాగా.కూలగొట్టిందివైసిపి. పేదలకు లక్షలాది ఇళ్లు కట్టింది తెలుగుదేశం కాగా,వాటిని పాడుబెట్టింది వైసిపి. పుట్టుక నుండి మరణం వరకు సంక్షేమం పథకాలు అమలు చేసింది తెలుగుదేశం. అన్నా కేంటీన్లు ఏర్పాటు చేసి అన్నార్తుల ఆకలి తీర్చింది తెలుగుదేశం కాగా,వాటిని రద్దు చేసి పేదల పొట్టకొట్టింది వైసిపి.(రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్ట్, సంక్రాంతి) కానుకలు ఇచ్చింది తెలుగుదేశం, వాటిని రద్దు చేసింది వైసిపి.యువతకు లక్షలాది ఉద్యోగాలు కల్పించింది. నిరుద్యోగ భృతి ఇచ్చింది తెలుగు దేశం కాగా.నిరుద్యోగం పెంచింది. నిరుద్యోగ భృతి రద్దు చేసింది వైసిపి. పెట్టుబడులు రాబట్టింది తెలుగుదేశం అయితే .పెట్టుబడిదారులను వెళ్లగొట్టింది వైసిపి? బీసీ సబ్ ప్లాన్, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేసింది తెలుగుదేశం కాగా ఆ నిధులు దారి మళ్లించింది వైసిపి. తెలుగుదేశం ప్రభుత్వానికి, వైసిపి ప్రభుత్వానికి తేడా చాలా? ఇంకా కావాలా?జగన్ రెడ్డి?ఇలా చెప్పుకుంటూ పోతే మీ నాలుగేళ్ల విధ్వంసానికి,వికృతాలకు అంతే ఉండదు. మీరా గత ప్రభుత్వానికి, వైసిపి ప్రభుత్వానికి తేడా గమనించమని ప్రజల్ని కోరేది?నాలుగేళ్ల మీ నిర్వాకాలు ఏమిటో గడప,గడపకి ప్రభుత్వ కార్యక్రమంలో బయట పడుతున్నాయి.నాలుగేళ్లలో మీరేం చేశారో చెప్పే ధైర్యం లేక తెలుగు దేశాన్నివిమర్శిస్తూ మీ పబ్బం గడుపుకొంటున్నారు.ముఖ్యమంత్రి భహిరంగ సభల్లో చెబుతున్న అబద్ధాలు వినలేక ప్రజలు పారిపోతున్నారు. మాయ కార్యక్రమాలతో జనాన్ని కొంతకాలమే మోసం చెయ్యగలరు. మీ అభిమాన రివర్స్ టెండరింగ్ పథకం మీకే రివర్స్ అయింది మీ సభలకు వచ్చిన జనం మీరు నోరు తెరవగానే రివర్స్ వెళ్లిపోతున్నారు. సియం జగన్ రెడ్డి అహంకారమే ఆంధ్రప్రదేశ్ ను అధోగతి పాలు చేసింది.జగన్ చేస్తున్నది పరిపాలన కాదు. అభివృద్ధి లేకుండా నయవంచన నవరత్నాలంటూ డబ్బులు పంచిపెట్టి ప్రజలను దోపిడీ చేస్తున్నావు. నవరత్నాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపుల్లో ఒక్కరి కైనా అందుతున్నాయా? జగన్ బటన్ నొక్కి రెండు వారాలు దాటినా ఇంకా విద్యాదీవెన నగదు ఖాతాలకు చేరలేదు.అంబేడ్కర్ విదేశీ విద్య లేదు. పీజీ స్కాలర్ షిప్ లు లేవు. ఫీజు రీయింబర్స్మెంట్ లేదు. అరకొర అమ్మఒడి చేతులు దులువు కొంటున్నారు. పనికిమాలిన నకిలీ మద్యంతో అనేక కుటుంబాలు నాశనమైపోతున్నాయి. ఖజానా నింపుకోవడం కోసం నకిలీ మద్యంతో ప్రజల ప్రాణాలతో ఆటలాడు తున్నారు . మూడు రాజధానులు అంటూ ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టాలనే జగన్ తుగ్లక్ ఆలోచలను పట్టభద్రులు. తిప్పకొట్టారు. విశాఖ రాజధాని అని చెప్పినా ఉత్తరాంధ్ర పట్టభద్రులు విజ్ఞత ప్రదర్శించి విపత్తు నివారించుకొన్నారు. జగన్ రెడ్డి అడ్డాగా చెప్పుకొనే రాయలసీమలోనూ పట్టభద్రులు చిత్తుగా ఓడించారు.సొంత పులివెందులలోనే పతనం ప్రారంభం అయింది. సొంత ఎమ్మెల్యేలే తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులను కూడా నువ్వు గౌరవించే పరిస్థితి లేదు. జగన్ రెడ్డి బయటకు వస్తే దుకాణాలు,రోడ్లు మూసి వెయ్యాలి. పరదాలు కట్టాలి. రోడ్లకి ఇరు వైపులా చెట్లు నరికి వెయ్యాలి.నాడు ముసలమ్మలకు కూడా ముద్దులు పెట్టి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నేడు బయటకు రావడానికే వణికి పోతున్నారు .



నీరుకొండ ప్రసాద్

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

"అతి చిన్న వయస్సులోనే భారత దేశ మొట్ట మొదటి కార్మిక మంత్రి పదవి చేపట్టి, హరిత విప్లవం, వ్యవసాయ ఆధునీకరణ వంటి అనేక సంస్కరణలు చేసిన 'బాబూ జగ్జీవన్ రాం' జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు.

- ధూళిపాళ్ల నరేంద్ర, మాజీ ఎమ్మెల్యే



# టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి

బాబూ జగజ్జీవన్ రామ్ జయంతిని టిడిపి కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. దళితజాతికి ఆయన చేసిన సేవల్ని కొనియాడారు. దళితుల హక్కులకోసం జగజ్జీవన్ రామ్ చేసిన పోరాటం సదా చిరస్మరణీయమని నేతలు అన్నారు



**ప్రతి దళితుడు జగజ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకోవాలి : వర్ల రామయ్య**

"దళితులకు అవకాశం లభిస్తే వారు ఏ వర్గానికి తీసిపోరు అనడానికి జగజ్జీవన్ రామ్ గారే నిదర్శనం. బాబూ జగజ్జీవన్ రామ్ దాదాపు 5 దశాబ్దాలపాటు పార్లమెంట్ సభ్యుడిగా ఉండి కేంద్రమంత్రిగా పనిచేసిన దళిత బిడ్డ. కేంద్రమంత్రిగానే కాకుండా చేపట్టిన అన్నిపదవులకు వన్నెతెచ్చారు. ప్రతిదళిత బిడ్డ జగజ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకోవాలి. దళితుడు అయినప్పటికీ అందరితో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, ఉన్నతస్థానాలకు ఎదిగిన గొప్ప వ్యక్తి. అటువంటి వ్యక్తి జయంతి కార్యక్రమాన్ని టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహిం చడం ఆనందదాయకం." అని వర్ల రామయ్య అన్నారు.

**బాబూ జగజ్జీవన్ రామ్ కాంస్య విగ్రహాన్ని హైదరాబాద్ లో ప్రతిష్ఠించింది టీడీపీ : నక్కా ఆనంద్ బాబు**

జగజ్జీవన్ రామ్ కాంస్య విగ్రహాన్ని హైదరాబాద్‌లో ప్రతిష్ఠించింది టిడిపినే అ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు గుర్తు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.... "మహనీయులు, మహాత్ములు, పూజ్యులు బాబూ జగజ్జీవన్ రామ్ గారి 115వ జయంతి ఉత్సవాలు పార్టీకార్యాలయంలో నిర్వహించడం నిజంగా అభినందనీయం. జగజ్జీవన్ రామ్ గారు 115ఏళ్లక్రితం భారతసమాజంలో ఉన్న పరిస్థితులపై పోరాడారు. 1908లో జగజ్జీవన్ రామ్ పుట్టినప్పుడు ఉన్నపరిస్థితి, ఎదుగుదలలో ఆయనపడిన కష్టాలు తరువాతి తరాలకు ఉండకూడదని ఆయన ఎంతో కష్టపడ్డారు. సమాజానికిదూరంగా నెట్టివేయబడిన వర్గాల అ భ్యున్నతికోసం జగజ్జీవన్ రామ్ పోరాడారు. దళితుల హక్కులకోసం ఆయన చేసిన పోరాటం నిజంగా ప్రశంసనీయం. అనేక ముఖ్యశాఖలకు మంత్రిగా వ్యవహరించడమేగాకుండా, ఉప ప్రధానిగా కూడా ఆయనపనిచేశారు. దళితుడు అయినందునే ఆయన తృటిలో ప్రధాని పదవి కోల్పోయారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశంపార్టీ ఆవిర్భవించాకే కులాల మధ్య అంతరాలు తొలగించేందుకు పునాదులు పడ్డాయి. బాబూ జగజ్జీవన్ రామ్ స్మృత్యర్థం హైద రాబాద్ లో గొప్పకాంస్యవిగ్రహాన్ని టీడీపీప్రభుత్వమే ఏర్పాటుచేసింది. ఆయన పేరుతో కమ్యూనిటీ హాల్, ఆయనపేరుతో ఉచిత విద్యుత్ పథకం చంద్రబాబు అమలుచేశారు. పూలే, జగజ్జీవన్ రామ్, అంబేద్కర్ వంటి మహనీయులబాటలో టీడీపీ నడుస్తోంది అని చెప్పడానికి గర్వపడుతున్నాము. అందరితో సమానంగా నేడు దళితులు జీవిస్తున్నారు అంటే జగజ్జీవన్ రామ్ వంటి మహనీయుల త్యాగాలే కారణం." అని అన్నారు

**వైసీపీ ప్రభుత్వం దళితుల్ని అవమానించింది : మాజీమంత్రి జవహర్**

తెలుగుదేశం పార్టీ అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ లాంటి వారికి సుముచితంగా గౌరవిస్తే ఇప్పుడున్న ముఖ్యమంత్రి వారిని నిర్లక్ష్యం చేసి దళితుల్ని అవమానపరుస్తుందని మాజీ మంత్రి కే.ఎస్. జవహర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ....

" ఆత్మగౌరవ ప్రతీకగా, స్వాతంత్ర్యసమరయోధుడిగా, భారత ఉపప్రధానిగా బాబూ జగజ్జీవన్ రామ్ సదా చిరస్మరణీయులు. స్ఫూర్తివంతమైన ఆయన జీవితం నేటి యువతకు నిజంగా ఆదర్శనీయం. దేశంలో దళితులే కాకుండా ప్రజలందరూ బాగుండాలనే ఆలోచనతో పనిచేశా రు. ప్రత్యేకంగా పార్టీ పెట్టి 15మంది ఎమ్మెల్యేలను ఆరోజుల్లోనే శాసనసభకు పంపిన ధైర్యశా లి జగజ్జీవన్ రామ్. 1930ల్లోనే అణగారినవర్గాలకోసం ప్రత్యేకపార్టీ స్థాపించారు. రైల్వేశాఖలో ఆయన తీసొచ్చిన సంస్కరణలవల్లే దళితబిడ్డలు ఉన్నతస్థానాల్లో ఉండగలిగారు. అంబేద్కర్ తో పాటు, బాబూ జగజ్జీవన్ రామ్ ని టీడీపీ సముచితంగా గౌరవిస్తోంది. వైసీపీప్రభుత్వం, జగన్మోహన్ రెడ్డి పూర్తిగా జగజ్జీవన్ రామ్ గారిని నిర్లక్ష్యంచేసింది. దళితుల్లో అనైకత్యకు శ్రీకా రం చుట్టింది వైసీపీప్రభుత్వం. అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ లను స్ఫూర్తిగా తీసుకొని నేటి దళి త యువత ముందుకు సాగాలి." అని హితవు పలికారు

కార్యక్రమంలో టీడీపీఅధికార ప్రతినిధి పాతర్ల రమేష్, ఎస్సీ సెల్ కోడూరి అఖిల్, కంభంపాటి శిరీష, దేవతోటి నాగరాజు, మేకల అనిల్ కుమార్, బొక్క నాగరాజు, జడ రాంబాబు, రాష్ట్రపార్టీ కార్యదర్శి ఏ.వీ.రమణ, పార్టీ ఆహ్వానకమిటీ సభ్యులు హాసన్ బాషా, ఎన్ఆర్ఐ సెల్ చప్పిడి రాజశేఖర్, ఉపాధి హామీ మండలి సభ్యులు వీరయ్య, హెచ్.ఆర్.డీ మెంబర్ రాజేంద్రప్రసాద్, ఓటర్ రామకృష్ణ, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను నట్టేట ముంచిన జగన్



జగన్మోహన్ రెడ్డి కమిషన్ల కక్కుర్తి తో రాష్ట్రానికి పరిశ్రమలు రాకుండా చేయడం వలన రాష్ట్రంలో నిరుద్యోగ శాతం, 7. 7 శాతంకు పెరిగిందని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ బుధవారం ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. దీంతో రాష్ట్రంలో 22, 575 నిరుద్యోగ యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. ఇవన్నీ కేంద్రం చెప్పిన పచ్చి నిజాలని ఆయన తెలిపారు. "జగన్ ఇప్పటివరకు దోచుకుంది చాలు ఇకనైనా యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించు" అని విమర్శించారు.




టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దళిత జాతికి ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శపాయంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్ని , పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులర్పించిన దేవినేని



బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని పరిష్కరించుకొని కొండపల్లి మున్సిపాలిటీ బి కాలనీలోని ఆయన విగ్రహానికి టిడిపి కౌన్సిలర్లు, స్థానిక పార్టీ నేతలతో కలిసి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముప్పైమూడేళ్ళకు పైగా కేంద్ర కేబినెట్ మంత్రిగా, దేశ ఉప ప్రధానమంత్రిగా జగ్జీవన్ రామ్ తీసుకున్న అసంఖ్యాక నిర్ణయాలు దేశాభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డాయన్నారు. బ్రిటీష్ వలసవాద సంకెళ్ళ తెంపి, దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలని, సామాజిక సమానత్వం నిర్మించాలని జగ్జీవన్ రామ్ విద్యార్థి దశలోనే సంకల్పించుకున్నారని. జగ్జీవన్‌రామ్ ఒక రాజకీయ నిర్ణయాత్మకశక్తిగా ఎదిగారు. 1977లో ఇందిరాగాంధీ నియంతృత్వ విధానంతో విభేదించి, కాంగ్రెస్ పార్టీపై తిరుగుబాటు ప్రకటించి బయటకు వచ్చి, 'ప్రజాస్వామ్య కాంగ్రెస్' (కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ) అనే పార్టీని స్థాపించి తదుపరి దానిని జనతా పార్టీలో విలీనం చేశారన్నారు. మూఢనమ్మకాలు, సామాజిక వివక్ష, అసమానతలు లేని స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య సోషలిస్టు సమాజ నిర్మాణం జగ్జీవన్ రామ్ దార్శనికతలో రూపుదిద్దుకుంది.స్ఫూర్తిదాత, ఆదర్శనీయుడు, అణగారిన వర్గాల హక్కుల మహానాయకుడు డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ గారి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయంగా ఉండాలని ఆయన కోరారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



బండి సంజయ్ అరెస్ట్ నేపథ్యంలో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చ.
బీఆర్ఎస్ ప్రభుత్వానికి భయపడకుండా పోరాటం చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా
బీజేపీ కార్యకర్తలంతా ప్రతిజ్ఞ చేయాలని నిర్ణయం. ప్రతిజ్ఞ పత్రం సిద్ధం.
- తరుణ్ చుగ్, బీజేపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి

# ప్రజాస్వామ్యానికి పత్రికా స్వేచ్ఛ మూలస్తంభం

## మీడియా వన్‌పై నిషేధాన్ని కొట్టేసిన సుప్రీంకోర్టు



మలయాళ వార్తా ఛానెల్ మీడియావన్‌పై కేంద్రం విధించిన టెలికాస్ట్ నిషేధాన్ని సుప్రీంకోర్టు బుధవారం రద్దు చేసింది. వాస్తవాలు లేకుండా జాతీయ భద్రతా వాదనలు లేవనెత్తినందుకు హెూం వ్యవహారాల మంత్రిత్వ శాఖను నిలదీసింది. పత్రికా స్వేచ్ఛపై ప్రభావం చూపుతుందని, పత్రికలపై అసమంజసమైన ఆంక్షలు విధించడం సాధ్యం కాదని గమనించిన చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం, ఛానల్ ప్రసారాన్ని నిషేధిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించిన కేరళ హైకోర్టు ఆదేశాలను కొట్టివేసింది. పటిష్టమైన ప్రజాస్వామ్యానికి స్వతంత్ర ప్రెస్ అవసరం కాబట్టి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఛానెల్ విమర్శనాత్మక అభిప్రాయాలను వ్యవస్థాపక వ్యతిరేకమని పేర్కొనలేమని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ప్రజాస్వామ్యాన్ని సరైన దిశలో నడిపించే ఎంపికలను చేయడానికి వీలు కల్పించే కఠినమైన వాస్తవాలను పౌరులకు అందించడం, అధికారంతో నిజం మాట్లాడటం పత్రికల బాధ్యతని. పత్రికా స్వేచ్ఛపై పరిమిత పౌరులను అదే టాంజెంట్‌తో ఆలోచించేలా చేస్తుందని న్యాయస్థానం ప్రకటించింది. "సమస్యలపై సజాతీయ అభిప్రాయాలు సామాజిక ఆర్థిక రాజకీయాల నుంచి రాజకీయ సిద్ధాంతాల వరకు ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదాలను కలిగిస్తా'యని బెంచ్ పేర్కొంది. ఛానెల్‌కు లైసెన్స్‌ను పునరుద్ధరించకపోవడం వాక్ స్వాతంత్ర్య హక్కుపై పరిమితిగా కోర్టు అభిప్రాయపడింది. ఛానెల్ వాటాదారులకు జమాతే ఇస్లామీ హింద్‌తో సంబంధం ఉందని ఆరోపించిన ఆరోపణ ఛానెల్ హక్కులను పరిమితం చేయడానికి చట్టబద్ధమైన కారణం కాదని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. చట్టం కింద అందించబడిన పౌరుల నివారణలను తిరస్కరించడానికి రాష్ట్రం జాతీయ భద్రతను ఒక సాధనంగా ఉపయోగిస్తోందని పేర్కొంది. 'జాతీయ భద్రతా క్లెయిమ్‌లను గాలి నుంచి తయారు చేయడం సాధ్యం కాదు, దానికి మద్దతు ఇచ్చే భౌతిక వాస్తవాలు ఉండా'లని బెంచ్ పేర్కొంది. భద్రతా కారణాలను తిరస్కరించడానికి గల కారణాలను బహిర్గతం చేయకపోవడం, సీల్డ్ కవర్‌లో కోర్టుకు మాత్రమే బహిర్గతం చేయడం సహజ న్యాయసూత్రాలను ఉల్లంఘించిందని జస్టిస్ హిమా కోహ్లీతో కూడిన ధర్మాసనం పేర్కొంది. గోప్యత క్లెయిమ్‌లను అంచనా వేయడానికి కోర్టులు అమికస్ క్యూరీని నియమించాలని, సహేతుకమైన ఉత్తర్వుతో కోర్టుకు రావడానికి సహాయపడాలని సుప్రీంకోర్టు పేర్కొంది. భద్రతా కారణాల రీత్యా తమ టెలికాస్ట్‌ను నిషేధించాలన్న కేంద్రం నిర్ణయాన్ని సమర్థిస్తూ కేరళ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై న్యూస్ ఛానల్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించింది.

## విపక్ష నేతల సమావేశం : తగ్గేందుకు ససేమిరా!

ఉభయ సభల్లో తమ వ్యూహాన్ని సమన్వయం చేసుకునేందుకు పలు ప్రతిపక్ష పార్టీల నేతలు బుధవారం పార్లమెంటులోని రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే ఛాంబర్‌లో సమావేశమయ్యారు.కాంగ్రెస్, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీ, శివసేన(యుబిటీ), టీఎంసీ, ఆప్, జేడీ(యూ), సీపీఐ, సీపీఐ(ఎం), ఆర్‌జేడీ, జేఎంఎం, ఆర్ఎస్‌పీ, ఐయూఎంఎల్ నేతలు ఈ సమావేశానికి హాజరయ్యారు. నిరసన గా నల్లటి దుస్తులు ధరించి, ప్రతిపక్ష ఎంపీలు అదానీ గ్రూప్‌పై కార్పొరేట్ మోసం, స్టాక్ ధరల అవకతవకలపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి) విచారణ కోసం తమ డిమాం డ్‌ను కొనసాగించాలని నిర్ణయించు కున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎంపీలు సమావేశమై తమ వ్యూహంపై చర్చించారు. విపక్షాలు జేపీసీ విచారణ డిమాండ్‌కు కట్టుబడి ఆర్థిక బిల్లును ఆమోదించడం, కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ విదేశాల్లో ప్రజాస్వామ్యం చేసిన వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ఆర్థిక బిల్లును ఆమోదించడం మినహా ఇప్పటి వరకు పార్లమెంట్ బడ్జెట్ సెషన్‌లో చెప్పుకోదగ్గ వ్యవహారాలేవీ జరగలేదు. ఏప్రిల్ 6తో బడ్జెట్ సమావేశాలు ముగియనున్నాయి.

## 25 నుంచి తెరుచుకోనున్న కేదార్‌నాథ్

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కేదార్‌నాథ్ ధామ్ ఏప్రిల్ 25వతేదీన భక్తుల సంద ర్శన కోసం తెరవనున్నారు. భక్తులు నడకతో పాటు హెలికాప్టర్‌లో కేదార్ నాథ్‌కు చేరుకోవచ్చని ఉత్తరాఖండ్ అధికారులు తెలిపారు. భక్తుల కోసం కేదార్‌నాథ్ ధామ్ పోర్టల్‌ను తెరుస్తామని పేర్కొన్నారు. కేదార్‌నాథ్‌కు హెలికాప్టర్‌లో ప్రయాణించే యాత్రికుల సౌకర్యార్థం ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ ఆన్‌లైన్ బుకింగ్ అధికారం పొందింది. రాబోయే చార్‌ధామ్ యాత్ర కోసం మొత్తం 6.34 లక్షల మంది భక్తులు పేర్లుంత నమోదు చేసుకున్నారు. వీరిలో కేదార్‌నాథ్ ధామ్‌కు 2.41 లక్షలమంది, బద్రీనాథ్ ధామ్‌కు 2.01 లక్షలు, యమనోత్రికి 95,107 మంది, గంగోత్రి ధామ్‌కు 96,449 మంది భక్తులు పేర్లను నమోదు చేసుకున్నారని ఉత్తరాఖండ్ టూరిజం డెవలప్‌మెంట్ కౌన్సిల్ వెల్లడించింది.

## దళితులు, ఓబీసీ, ముస్లింలు ఎస్పీతో అప్రమత్తం : మాయావతి



సమాజ్‌వాదీ పార్టీ అభివృద్ధి, ప్రజా ప్రయోజనాలకు బదులు కుల రాజకీయాలు చేస్తున్నందున దళిత, ఒబిసి, ముస్లిం వర్గాల ప్రజలు దాని పట్ల జాగ్రత్తగా ఉండాలని బిఎస్‌పి అధినేత్రి మాయావతి బుధవారం అన్నారు. 'బహుజన్ సమాజ్' తన హక్కులు, ప్రజాస్వామ్యం, బిఆర్ అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడం కోసం తమ పార్టీతో పెద్ద ఎత్తున ఏకమవుతున్నట్లు సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ చెప్పిన రెండు రోజుల తర్వాత ఆమె ప్రకటన వెలువడింది. పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ ఏర్పాటు చేసిన బహుజన కూటమిని ప్రస్తావిస్తూ, మాయావతి, ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ములాయం సింగ్ యాదవ్ ఉద్దేశాలు స్వచ్ఛంగా లేవని, బదులుగా బహుజనులను కించపరచడం, దళిత అణచివేతను కొనసాగించారని అని ఆరోపించారు. ఎస్పీ చీఫ్ సమక్షంలో మిలే ములాయం-కాన్షీరాం, హవా హెూ గయే జై శ్రీరాం' నినాదంపై రామచరితమానస్ వివాదంలో చిక్కుకున్న ఎస్పీ నేతపై కేసు నమోదైందని ఆమె తెలిపారు. సోమవారం రాయ్‌బరేలిలో జరిగిన ఒక కార్యక్రమంలో, ఎస్‌పీ నాయకుడు స్వామి ప్రసాద్ మౌర్య 90ల నినాదాన్ని లేవనెత్తారు, ఇది సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అతనిపై ఎఫ్ఐఆర్‌కి దారితీసింది. కాన్షీరామ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ కూడా పాల్గొన్నారు.

## తెలంగాణ బీజేపి చీఫ్ బండి సంజయ్ అరెస్టు



తెలంగాణ బిజెపి అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్ కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ పార్టీ కార్యకర్తలు నిరసనలు ప్రారంభిం చారు. అయితే, నిర్బంధానికి గల కారణాలు పోలీసులు వెల్లడించలేదు. కరీంనగర్ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికైన సంజయ్ కుమార్‌ను మంగళవారం అర్ధరాత్రి అతని నివాసం నుంచి పోలీసుల బృందం అరెస్టు చేసిందని పిటిఐ నివేదించింది. ఎంపీ మద్దతుదారులు కుమార్‌ను అరెస్టు చేయకుండా పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయడంతో కొంత ఉద్రిక్తత చోటు చేసుకుంది. సంజయ్ కుమార్ తన నివాసంలో అర్ధరాత్రి జరిగిన రచ్చ వీడియోలను ట్విట్టర్‌లో ఉంచారు. అతని నిర్బంధాన్ని ప్రస్తావిస్తూ, సంజయ్ కుమార్, 'బిఆర్ఎస్‌లో భయం నిజమైనది. మొదట, వారు నన్ను ప్రెస్ మీట్ నిర్వహించకుండా ఆపారు. ఇప్పుడు నన్ను అర్ధరాత్రి అరెస్టు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులపై ప్రశ్నించడమే నా తప్పు. నేను జైలుకెళ్లినా బీఆర్ఎస్‌ని ప్రశ్నించడం ఆపవద్దని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.

## ఆరోగ్య భీమాపై కర్ణాటక వర్సెస్ మహారాష్ట్ర

రెండు రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో కర్ణాటకలోని 865 గ్రామాలకు హెల్త్‌కేర్ స్కీమ్ ప్రయోజనాలను విస్తరింపజేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం సమాఖ్య వ్యవస్థకు ముప్పు తెచ్చే చర్య అని కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై బుధవారం హెచ్చరించారు. అది ఉపసంహరించుకోకపోతే ప్రతీకార చర్య చేపడతామని స్పష్టంచేశారు. వెంటనే ఉపసంహరించుకోకుంటే పరిణామాలు సరిగా ఉండవు" అని అన్నారు. మహారాష్ట్ర చర్యను సహిం చలేమని కర్ణాటక అసెంబ్లీ ప్రతిపక్ష నేత సిద్ధరామయ్య అన్నారు. కర్ణాటక సరిహద్దులో ఉన్న ప్రజలకు బీమా సౌకర్యం కల్పించే పేరుతో మహారాష్ట్ర ప్రభుత్వం వారి నుంచి మహారాష్ట్రకు చెందిన వారంటూ డిక్లరేషన్ లెటర్లు తీసుకుంటోందని బొమ్మై వరుస ట్వీట్ల లో ఆరోపించారు. మహారాష్ట్ర ప్రభుత్వం తన దుందుడుకు ప్రవర్తనను కొనసా గిస్తే, కర్ణాటక ప్రభుత్వం కూడా మహా రాష్ట్ర సరిహద్దులో ఉన్న కన్నడిగుల రక్షణ కోసం ఇదే విధమైన బీమా పథకాన్ని అమలు చేస్తుందని ఆయన ప్రకటించారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

ప్రపంచంలో ప్రతి ఆరుగురిలో ఒకరు వంధ్యత్వ సమస్యతో బాధపడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. మొత్తం జనాభాలో 17.15 శాతం మందిలో ఈ సమస్య ఉందని, దీనిని అధిగమించడానికి అత్యవసరంగా సంతాన సాఫల్య చర్యలు చేపట్టాలి.

# ఆరోపణలన్నీ అబద్ధం: నేను నిర్దోషిని

### కోర్టుకు హాజరైన ట్రంప్

### నాపై ఆరోపణలుంటే దేశానికే అవమానం

### ఇదంతా రాజకీయ కుట్ర

న్యూయార్క్ - కోర్టు రికార్డుల ప్రకారం, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాన్‌హట్టన్ కోర్టులో దాదాపు గంటపాటు విచారణ సందర్భంగా ఆరుసార్లు మాత్రమే మాట్లాడారు. తాను నిర్దోషినని ఆయన వాదించారు. 2016 అధ్యక్ష ఎన్నికల సందర్భంగా పోర్న్ స్టార్ స్టార్మీ డేనియల్స్‌కు డబ్బు చెల్లింపులకు సంబంధించి 34 నేరారోపణలకు సంబంధించి నేరారోపణలు ఎదుర్కొన్న అమెరికా మాజీ అధ్యక్షుడు 76 ఏళ్ల ట్రంప్ మంగళవారం ఇక్కడ మాన్‌హట్టన్ క్రిమినల్ కోర్టులో జరిగిన విచారణలో నేరాన్ని



అంగీకరించలేదు. ట్రంప్ చట్టపరమైన కష్టాలు 2024 దాటి వెళ్ళే అవకాశం ఉంది. అధ్యక్షుడి క్షమాభిక్ష ద్వారా రక్షించ లేమని భారతీయ-అమెరికన్ అటార్నీ చెప్పారు 76 ఏళ్ల ట్రంప్ మంగళవారం న్యూయార్క్ కోర్టుకు హాజరయ్యారు. నేరారోపణలు, అరెస్టులు, నేరారోపణలపై కోర్టుకు హాజరైన మొదటి అమెరికా మాజీ అధ్యక్షుడిగా నిలిచారు.

**ఆరోపణలన్నీ అవాస్తవాలు:ట్రంప్**

వాషింగ్టన్ - మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తనపై వచ్చిన నేరారోపణలను ఖండించారు. అమెరికా ఇప్పుడు 'విఫలమైన దేశం'గా మారిందని అన్నారు. రాడికల్ లెఫ్ట్ లూనాటిక్స్" చట్టాన్ని అమలు చేయడం ద్వారా ఎన్నికల్లో జోక్యం చేసుకోవాలనుకుంటున్నారు. తనపై క్రిమినల్ ప్రాసిక్యూషన్ అంటే అమెరికాకే అవమానమని తేల్చేశారు. తనపై మోపిన 34 నేరారోపణలన్నీ అబద్ధాలని, తాను నిర్దోషినని మంగళవారం న్యూయార్క్ న్యాయస్థానంలో ఆయన వాదించారు. ట్రంప్ మాన్‌హట్టన్ క్రిమినల్ కోర్ట్‌లో విచారణ సందర్భంగా న్యాయస్థానం లోపల తన న్యాయవాదులు జో టాకోపినా, బోరిస్ ఎప్స్టెయిన్‌లతో కూర్చున్నారు. దేశాన్ని నాశనం చేయాలనుకునే వారి నుండి నిర్భయంగా రక్షించడమే తాను చేసిన ఏకైక నేరమని తన మద్దతుదారులతో ఆయన చెప్పారు.

## అరుణచల్ భారత్‌లో అంతర్భాగమే: అమెరికా




వాషింగ్టన్ - అరుణాచల్ ప్రదేశ్‌ను భారత్‌లో అంతర్భాగంగా గుర్తించిన అమెరికా, స్థానిక ప్రాంతాల పేర్లు మార్చడం ద్వారా చైనా ప్రాదేశిక క్లెయిమ్‌లను ముందుకు తీసుకెళ్లే ఏకపక్ష ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వైట్‌హౌస్ తెలిపింది. పొరుగు దేశం టిబెట్ దక్షిణ భాగమని చెప్పుకునే అరుణాచల్ ప్రదేశ్‌లోని మరో 11 ప్రదేశాలకు బీజింగ్ చైనా పేర్లను ప్రకటించినందుకు ప్రతిస్పందనగా అమెరికా ప్రతిస్పందన వచ్చింది. 11 స్థలాల అధికారిక పేర్లను చైనా పౌర వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదివారం విడుదల చేసింది.

## వ్యాజ్యాల పరిష్కారం ఒప్పందంతో జె అండ్ జెకు చిక్కులు

న్యూయార్క్ - జాన్సన్ అండ్ జాన్సన్ తన ఐకానిక్ బేబి పౌడర్, ఇతర ఉత్పత్తుల్లో టాల్క్ క్యాన్సర్‌కు కారణమవుతుందని ఆరోపిస్తూ పదివేల వ్యాజ్యాలను పరిష్కరించేందుకు 8.9 బిలియన్ డాలర్లు చెల్లించడానికి అంగీకరించినట్లు కంపెనీ తెలిపింది. ఈ మొత్తం జె అండ్ జె అసలు ఆఫర్ అయిన %లి%2 బిలియన్లను తగ్గిస్తుంది. ఈ ఒప్పందం జె అండ్ జె వివాదాస్పద "టెక్సాస్ టూ-స్టెప్" దివాలాను చెల్లుబాటు చేయని జనవరి అప్పీల్ కోర్టు తీర్పును అనుసరిస్తుంది. దీనిలో టాల్క్ బాధ్యతను వెంటనే చాప్టర్ 11 కోసం దాఖలు చేసిన అనుబంధ సంస్థపై ఆఫ్‌లోడ్ చేయాలని కోరింది. జె అండ్ జె అనుబంధ సంస్థ ఎల్‌టీఐ మేనేజ్‌మెంట్, ప్రతిపాదిత పరిష్కారాన్ని కలిగి ఉన్న పునర్వ్యవస్థీకరణ ప్రణాళికను మే 14లోగా న్యాయమూర్తికి సమర్పించాలనే ఉద్దేశ్యంతో రెండోసారి దివాలా రక్షణ కోసం మంగళవారం చివరిలో దాఖలు చేసింది. దాదాపు 60,000 మంది టాల్క్



హక్కుదారులు ఈ ప్రతిపాదనకు అంగీకరించారని జె అండ్ జె ఒక ప్రకటనలో తెలిపింది. జె అండ్ జె అనుబంధ సంస్థ న్యూజెర్సీలో దివాలా దాఖలు చేసింది. అదే అధికార పరిధిలో అప్పీల్ కోర్టు ఓటమిని ఎదుర్కొంది. జె అండ్ జె తన అనుబంధ సంస్థతో కొత్త ఫైనాన్సింగ్ ఏర్పాట్లను రూపొందించిం., అప్పీళ్ల తీర్పును తప్పించుకోవడానికి అనుబంధ సంస్థ కోర్టు ఫైలింగ్‌లో పేర్కొంది. ఎల్‌టీఐ మేనేజ్‌మెంట్ ఆర్థిక ఇబ్బందుల్లో లేనందున దివాలా తీయడానికి చట్టబద్ధమైన దావా లేదని పాలక నిర్ధారించింది.

## వర్జిన్ ఆర్బిట్ దివాలా

వాషింగ్టన్ - రిచర్డ్ బ్రాన్సన్‌కు చెందిన వర్జిన్ ఆర్బిట్ హెూల్డింగ్స్ మంగళవారం నాడు దివాలా కోసం దరఖాస్తు దాఖలు చేసింది. ఉపగ్రహ ప్రయోగ సంస్థ జనవరి రాకెట్ వైఫల్యం నుంచి కోలుకోవడానికి అవసరమైన దీర్ఘకాలిక నిధులు పొందడంలో విఫలమైంది. లాంగ్ బీచ్, కాలిఫోర్నియాకు చెందిన కంపెనీ గత వారం 750 మంది ఉద్యోగుల్లో దాదాపు 85 శాతం ఉద్యోగుల తొలగింపును ప్రకటించిన తర్వాత ఆస్తులు విక్రయించాలని కోరుతూ డెలావేర్ డిస్ట్రిక్ట్ కోసం యు.ఎస్. దివాలా కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కంపెనీ సెప్టెంబరు 30 నాటికి దాదాపు 243 మిలియన్ డాలర్ల ఆస్తులను, మొత్తం రుణాన్ని 153.5 మిలియన్ డాలర్లుగా దాఖలు చేసింది. వర్జిన్ ఆర్బిట్ 2021లో బ్లాంక్-చెక్ డీల్ ద్వారా పబ్లిక్‌గా చేరింది. ఊహించిన దాని కంటే 255 మిలియన్ డాలర్లు తక్కువగా వసూలు చేసింది.

## వివాదాస్పద పింఛన్‌పై ఉద్రిక్తతలు

పారిస్ - ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ వివాదాస్పద పదవీ విరమణ వయస్సు పెరుగుదలను పౌరులు శాంతియుతంగా నిరసించగలరని నిర్ధారించే పోలీసులను ఫ్రెంచ్ అధికారులు రక్షకులుగా చూస్తారు. కానీ మానవ హక్కుల న్యాయవాదులు, ప్రదర్శనకారులకు బాష్పవాయువుతో అధికారులు తమ లక్ష్యాన్ని అధిగమిందారు. ప్రతిపాదిత పెన్షన్ మార్పులకు వ్యతిరేకంగా సామూహిక నిరసనలు ఫ్రాన్స్‌ను చుట్టుముట్టడం ప్రారంభించిన నెలల్లో, కొంతమంది చట్టాన్ని అమలు చేసే అధికారులు అవాంఛనీయ హింసను ఆశ్రయించారని ఆరోపించారు. పారిస్‌లోని ఒక వ్యక్తి ఆఫీసర్ క్లబ్‌లో వృషణాన్ని పోగొట్టుకున్నాడు మరియు రూయెన్‌లోని ఒక మహిళ బొటనవేలును పోలీసు గ్రెనేడ్ తీసుకుంది. గ్రెనేడ్ శకలాలు తగిలి ఒక రైల్‌రోడ్ కార్మికుడు కన్ను కోల్పోయాడు.

గురువారం 11వ రౌండ్ సామూహిక ప్రదర్శనలను ప్లాన్ చేస్తున్న కార్మికులతో చర్చల ప్రక్రియను ప్రభుత్వం క్లిష్టతరం చేసింది. జనవరిలో ప్రారంభమైన నిరసనలు, గత నెలలో పదవీ విరమణ వయస్సును పెంచే బిల్లును ఓటింగ్ లేకుండా పార్లమెంటు దిగువ సభ ద్వారా ముందుకు తీసుకురావాలని మాక్రాన్ తీసుకున్న నిర్ణయం తర్వాత ఊపందుకుంది. భవిష్యత్తులో ఉద్యమకారుల పట్ల ప్రభుత్వం, పోలీసులు ఎలా వ్యవహరిస్తారోనని భయాందోళనలు సర్వత్రా వ్యాపించి ఉన్నాయి.

## పిల్లల డేటాను దుర్వినియోగం చేసినందుకు టిక్‌టాక్‌కు జరిమానా

లండన్ - పిల్లల డేటా దుర్వినియోగంతో సహా డేటా రక్షణ ఉల్లంఘనలకు యు.కె.సమాచార కమిషనర్ కార్యాలయం టిక్‌టాక్‌కు 12.7 మిలియన్ యూరోలు (15.9 మిలియన్ డాలర్లు) జరిమానా విధించింది. నిబంధనలు నిషేధించినప్పటికీ, 2020లో యు.కె.లో యాప్‌ను ఉపయోగించడానికి 13 ఏళ్లలోపు 1.4 మిలియన్ల మంది పిల్లలను కంపెనీ అనుమతించిందని వాచ్‌డాగ్ కనుగొంది. వారి తల్లిదండ్రుల నుంచి సమ్మతి పొందడంలో టిక్‌టాక్ విఫలమైంది.

## ఉక్రెయిన్‌కు 2.6 బిలియన్ డాలర్ల సైనిక ప్యాకేజీ

వాషింగ్టన్ - ఉక్రెయిన్‌కు 2.6 బిలియన్ డాలర్ల సైనిక సహాయ ప్యాకేజీని అమెరికా ప్రకటించింది. ఇందులో ఖచ్చితమైన రాకెట్ వ్యవస్థలు, ఫిరంగి రౌండ్లు, చిన్న ఆయుధాల కోసం మందుగుండు సామగ్రి కూడా ఉన్నాయి. ఉక్రెయిన్ భద్రతా అవసరాలను తీర్చేందుకు అవసరమైన సామర్థ్యాలతో తమ మద్దతును కొనసాగిస్తామని పెంటగాన్ తెలిపింది. ఈ సాయంలో 2.1 బిలియన్ డాలర్లు ఉక్రెయిన్ సెక్యూరిటీ అసిస్టెన్స్ ఇనిషియేటివ్ (యుఎస్ఏఐ) పరికరాల సేకరణ కోసం నిధులు ఉన్నాయి.



# యువత

చైతన్యరథం
https://www.telugudesam.org/

బ్యాగ్స్ వాడకం కూడా మీ లైఫ్‌స్టైల్‌కి ప్రతిరూపం. ఉదాహరణకు మీరు జర్నీ చేసేటప్పుడు మీరు డిజైనర్ బ్యాగ్ వాడితే బాగోదు. అందుకే ఎప్పుడు ఏ పర్స్, ఏ బ్యాగ్ వాడాలో తెలుసుకోండి.



న్యూ ట్రెండ్

## మగువల మనసుదోచే ఎంబ్రాయిడరీ బ్యాగ్స్



వాతావరణ మార్పుల పుణ్యమా అని ప్రపంచం అంతా వ్యర్థాలను తగ్గించడం, పునర్వినియోగించడంపై దృష్టిపెట్టింది. ఈ విషయంలో మేమూ ఏ మాత్రం తగ్గేదిలే అంటోంది ఈ తరం. పర్యావరణహిత ఉత్పత్తుల వాడకంలో పోటీపడుతోన్న వీరికోసమే ఈ ఎంబ్రాయిడరీ స్ట్రా బ్యాగ్ ట్రెండ్ వచ్చేసింది. కౌనా, సబాయి గడ్డి రకాలతో చేసే ఈ బ్యాగులపై రంగు రంగుల ఊలు దారాలతో వేసిన డిజైన్లు అదరహో అనిపిస్తున్నాయి.

## నీ జీనూ ప్యాంటు చూసి...

బూట్ కట్ జీన్స్, రిప్పడ్ జీన్స్, టాంపర్డ్ జీన్స్, స్ట్రెయిట్ జీన్స్, బాయ్ ఫ్రెండ్‌జీన్స్.. ఇలా చెప్పుకుంటూ పోతే జీన్స్‌లో ఎంచుకోడానికి రకరకాల మోడల్స్ ఉంటాయి. అయితే ట్రెండ్‌కు తగ్గట్టు జీన్స్‌ను ఎంచుకోవడం మీద దృష్టి పెట్టాలంటున్నారు ఫ్యాషన్ డిజైనర్స్. ప్రస్తుతం ట్రెండ్‌లో ఉన్న మోడల్స్ ఏంటో చూద్దాం.. బూట్ కట్ జీన్స్: అందమైన శరీరాకృతి కలిగి ఉండే అమ్మాయిలకు నప్పే జీన్స్ ఇవి. అయితే కురచగా కనిపించే అమ్మాయిలు వీటిని ఎంచుకోకపోవడమే మేలు. ఈ బూట్‌కట్ జీన్స్‌కు స్కిన్ ఫిట్టింగ్ టాప్స్ బాగుంటాయి. ఈ జీన్స్‌కు మ్యాచింగ్‌గా పెన్సిల్ హీల్స్ ధరించాలి. రిప్పడ్ జీన్స్: మోడర్న్ లుక్ సొంతం కావాలంటే ఈ జీన్స్ ఎంచుకోవాలి. చిరుగుల సైజు, ప్రదేశాలు కీలకం. కాబట్టి సౌకర్యానికే పెద్ద పీట వేస్తూ నప్పే జీన్స్ ఎంచుకోవాలి. జీన్స్ షర్ట్, టీ షర్ట్, క్రాప్ టాప్స్‌తో ఈ రకం జీన్స్‌ను మ్యాచ్ చేయవచ్చు. టాంపర్డ్ జీన్స్: వెలసిపోయినట్టుండే జీన్స్ డైలీ వేర్‌గా బాగుంటాయి. వీటి మీదకు కార్డిగాన్స్ లేదా లాంగ్ టీషర్ట్‌లను ధరించాలి. బూట్స్, స్పోర్ట్స్ షూస్, చేతికి పెద్ద డయల్ వాచ్ అందంగా ఉంటాయి. స్ట్రెయిట్ జీన్స్: సాదాసీదాగా కనిపించాలనుకుంటే ఈ రకం జీన్స్ ఎంచుకోవాలి. కాటన్ టాప్స్ మొదలు ఎలాంటి టాప్స్‌తోనైనా ఈ రకం జీన్స్‌ను మ్యాచ్ చేయవచ్చు. కాస్త ట్రెండీగా కనిపించాలనుకుంటే కలర్‌ఫుల్ స్టోల్ ధరించాలి. బాయ్ ఫ్రెండ్ జీన్స్: బిగుతుగా ఉండే జీన్స్‌ను ఇష్టపడని వాళ్ల కోసమే ఈ బాయ్‌ఫ్రెండ్ జీన్స్. వీటిని బూట్స్, హీల్స్‌తో మ్యాచ్ చేయవచ్చు.



# చదువు

ఈపీఎఫ్‌వోలో ఉద్యోగాల ఆన్‌లైన్ దరఖాస్తు కోసం వెబ్‌సైట్: https://www.epfindia.gov.in

## అతిగా ఆలోచనలు వద్దు



అనవసర విషయాల గురించి ఎక్కువగా ఆలోచిస్తుంటాం. దాంతో ఒత్తిడి పెరిగిపోతుంది. ఏడాది చివరిలో ఏ విద్యార్థి అయినా పరీక్షలు రాయాల్సిందే. విద్యార్థి జీవితంలో పరీక్షలనేవి ఒక ముఖ్యమైన భాగం. రాయక తప్పని వీటి గురించి అతిగా ఆలోచిస్తే ఒత్తిడి పెరుగుతుంది. విద్యా సంవత్సరంలో అధ్యాపకులు పాఠాలను బోధిస్తారు. విద్యార్థులు వాటిని శ్రద్ధగా విని.. చదువుకుని గుర్తుపెట్టుకుంటారు. ఆ తర్వాత వాటిని పరీక్షల్లో రాస్తారు. అంటే.. విద్యా సంవత్సరంలో పరీక్షలనూ భాగంగానే చూడాలి. పరీక్షలంటే సాధారణంగా కొంత ఒత్తిడి ఉండటం సహజం. కానీ విపరీతమైన ఒత్తిడికి గురైతే.. అది ఆరోగ్యం మీదా ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుంది. అందుకే దృష్టి పరీక్షల మీద కాకుండా. వాటిని ఎంత బాగా రాయగలరనే దానిమీదే కేంద్రీకరించాలి.

సమాచారం

## జూన్ 3 నుంచి గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు

ఆంధ్రప్రదేశ్‌లో ఏపీపీఎస్సీ గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు వాయిదా పడ్డాయి. షెడ్యూల్ ప్రకారం.. ఏప్రిల్ 23 నుంచి 29వరకు ఈ పరీక్షలు జరగాల్సి ఉండగా జూన్ తొలి వారానికి వాయిదా వేశారు. ఏప్రిల్ 24 నుంచి మే 18వరకు సివిల్స్ ఇంటర్వ్యూలు ఉండటంతో ఈ పరీక్షలను వాయిదా వేయాలని నిర్ణయించినట్టు అధికారులు వెల్లడించారు. ఏపీపీఎస్సీ గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలను జూన్ 3 నుంచి 9వరకు నిర్వహించనున్నట్టు ఏపీపీఎస్సీ అధికారులు వెల్లడించారు. నిన్న యూపీఎస్సీ సివిల్స్ ఇంటర్వ్యూ షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఏపీపీఎస్సీ తాజా నిర్ణయం తీసుకుంది. సివిల్స్ ఇంటర్వ్యూలకు ఏపీ నుంచి గ్రూప్ 1 పరీక్ష రాసే 25మంది అభ్యర్థులు హాజరు కావాల్సిఉంది. వారిని దృష్టిలో ఉంచుకొని అధికారులు గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల తేదీల్లో ఈ మార్పులు చేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# చిత్రం

"రాజకీయాల్లోకి రమ్మని అడుగుతున్నారు కానీ.. చిత్ర పరిశ్రమలోనే నాపైన ఎవరైనా విమర్శలు చేస్తే తట్టుకోలేను. రాజకీయాల్లోకి వెళ్లాలంటే అన్నింటికీ సిద్ధపడి ఉండాలి. నా వల్ల కాకపోవచ్చు"

– దిల్‌రాజు





**27**

సుమారు 27 ఏళ్ల తర్వాత 'భారతీయుడు' సినిమా సీక్వెల్ 'భారతీయుడు 2' కోసం కమల్‌హాసన్, శంకర్ మళ్లీ కలిశారు.



## ప్రేక్షకుల అంచనాలు ఒత్తిడికి గురిచేస్తున్నాయి

తన సినిమాల పట్ల ప్రేక్షకుల్లో పెరిగిన అంచనాలు ఒత్తిడికి గురి చేస్తున్నాయని అంటోంది బాలీవుడ్ నాయిక తాప్సీ. వైవిధ్యమైన చిత్రాల్లో నటిస్తాననే పేరును కాపాడుకుంటూనే నట ప్రయాణం కొనసాగిస్తానని ఆమె చెబుతోంది. 'ఛష్మే బద్దూర్' సినిమాతో బాలీవుడ్‌లో అడుగుపెట్టిన తాప్సీ 'బేబీ', 'బద్లా', 'నామ్ షబానా', 'శభాష్ మిథు' వంటి నాయిక ప్రధాన చిత్రాలతో తన ప్రత్యేకత చాటుకుంది. ఇటీవల నిర్మాతగా మారి 'బ్లర్', 'ధక్ ధక్' అనే రెండు చిత్రాలను నిర్మించింది. తాజా ఇంటర్వ్యూలో తాప్సీ మాట్లాడుతూ 'నా సినిమాల్లో ఏదో కొత్తదనం ఉంటుందని ప్రేక్షకులు నమ్ముతున్నారు. ఈ అంచనాలు నన్ను ఒత్తిడికి గురిచేస్తున్నాయి. ప్రతిసారీ మిమ్మల్ని సంతృప్తిపరచడం సాధ్యం కావడం లేదు. అయినా వినూత్న కథల్లో నటించాలనే నా ఆలోచనలు మార్చుకోను' అని చెప్పింది. ప్రస్తుతం ఆమె ఖాతాలో 'ఏలియన్', 'వో లడ్కీ హై కహాఁ', 'ఫిర్ ఆయే హసీన్ దిల్‌రూబా', 'జనగణమన', షారుఖ్ ఖాన్ సరసన 'డంకీ' వంటి చిత్రాలున్నాయి.



## 'ఆర్‌ఆర్‌ఆర్' రికార్డుల పరంపర

జపాన్‌లో అత్యధిక కలెక్షన్లు సాధించిన భారతీయ సినిమాగా సంచలనం సృష్టించిన 'ఆర్‌ఆర్‌ఆర్'.. తాజాగా పది లక్షలమందికిపైగా ప్రేక్షకులకు చేరువైన చిత్రంగా రికార్డు సృష్టించింది. ఈ సినిమాలోని 'నాటునాటు...' ఆస్కార్ గెల్చుకున్న సంగతి తెలిసిందే. గతేడాది అక్టోబరులో జపాన్‌లో విడుదలైన 'ఆర్‌ఆర్‌ఆర్' నిరాటంకంగా ప్రేక్షకాదరణ పొందుతూనే ఉంది. ప్రస్తుతం అక్కడ 44 నగరాల్లో 209 థియేటర్లు, 31 ఐమాక్స్ తెరలపై ఈ చిత్రం ప్రదర్శితమవుతోంది. 'జాపనీస్ అభిమానుల నుంచి మాకు మిలియన్ ప్రేమపూర్వక కౌగిలింతలు అందాయి. మీ అభిమానానికి కృతజ్ఞతలు' అని ఈ మైలురాయి చేరుకోవడంపై మంగళవారం రాజమౌళి సైతం స్పందించారు. బాక్సాఫీస్ అంచనాల ప్రకారం.. 'ఆర్‌ఆర్‌ఆర్' జపాన్‌లో ఇప్పటికే రూ.80 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది.

# క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



## ఐపీఎల్‌కు శ్రేయాస్ అయ్యర్ దూరం

వెన్ను గాయంతో బాధపడుతున్న శ్రేయస్ అయ్యర్ విదేశాల్లో శస్త్రచికిత్స చేయించుకుంటాడని, ఫలితంగా ఐపీఎల్ మొత్తానికి దూరమవుతాడని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. కోల్‌కతా నైట్‌రైడర్స్ కెప్టెనైన శ్రేయస్ కనీసం అయిదు నెలలు ఆటకు దూరమవుతాడని భావిస్తున్నారు. "శ్రేయస్‌కు విదేశాల్లో శస్త్రచికిత్స జరగనుంది. పూర్తిగా కోలుకోవడానికి అతడికి కనీసం అయిదు నెలలు పట్టొచ్చు" అని ఓ బీసీసీఐ అధికారి చెప్పాడు. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు కూడా శ్రేయస్ దూరమవుతాడు. కోల్‌కతాకు నితీశ్ రాణా నాయకత్వం వహిస్తున్నాడు.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

కోల్‌కతా x బెంగళూరు
(కోల్‌కతా) రా.7.30

# సెంటిమెంట్‌పై అభిమానుల ఆశలు!



ఐపీఎల్ 2023 సీజన్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓటమితో ప్రారంభించింది. సొంతగడ్డపై రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన సన్‌రైజర్స్ 72 పరుగుల తేడాతో చిత్తుగా ఓడింది. అయితే కెప్టెన్ ఎయిడెన్ మార్క్‌రమ్, వికెట్ కీపర్ హెన్రిచ్ క్లాసెన్, మార్కో జాన్సెన్ వంటి కీలక ఆటగాళ్లు లేకుండా సన్‌రైజర్స్ తొలి మ్యాచ్ ఆడింది. హైదరాబాద్ తదుపరి మ్యాచ్‌ను లక్నోతో శుక్రవారం ఆడనుంది. ఈ మ్యాచ్‌కు కెప్టెన్ ఎయిడెన్ మార్క్‌రమ్‌తో పాటు హెన్రిచ్ క్లాసెన్, మార్కో జాన్సెన్ అందుబాటులోకి వచ్చారు. నెదర్లాండ్స్‌తో మూడు వన్డేల సిరీస్ సిరీస్ ముగియడంతో భారత్‌కు వచ్చిన ఈ సఫారీ త్రయం.. ఇప్పటికే సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో కలిసింది. లక్నోతో మ్యాచ్ కోసం ముమ్మరంగా సాధన కూడా చేస్తున్నారు. కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించిన ఎయిడెన్ మార్క్‌రమ్ వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నాడు. అయితే ఈ మ్యాచ్‌కు ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులను ఓ సెంటిమెంట్ ఊరిస్తోంది. ఆ సెంటిమెంట్ గనుక రిపీట్ అయితే సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈసారి ఛాంపియన్‌గా నిలుస్తోంది. ఇంతకీ ఆ సెంటిమెంట్ ఏంటంటే..? 2016 సీజన్‌లో తొలిసారి టైటిల్ గెలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ అంతకుముందు రెండు సీజన్లలో 2014, 2015 సీజన్లలో 6వ స్థానంతో సరిపెట్టుకుంది. వరుస సీజన్లలో ఆరో స్థానంలో నిలిచిన ఆరెంజ్ ఆర్మీ.. 2016లో మాత్రం టైటిల్ గెలిచింది. ఇక ఐపీఎల్ 2021 సీజన్‌లో 8వ స్థానంలో నిలిచిన సన్‌రైజర్స్.. గత సీజన్‌లోనూ 8వ స్థానంతోనే సరిపెట్టుకుంది. దాంతో 2016 సెంటిమెంట్ రిపీట్ అయితే ఈ సారి సన్‌రైజర్స్ టైటిల్ గెలుస్తోంది. ఇదే విషయాన్ని అభిమానులు సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు.



## 23న కొలనుపాకలో పోలీస్ కిష్టయ్య విగ్రహావిష్కరణ

తెలంగాణ మలిదశ ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ బిడ్డ కావడం ఆ కులస్థులందరికి గర్వకారణమని తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం చివరి క్షణం వరకు ఉద్యమించిన కిష్టయ్య ఆశయాల సాధనకు పునరంకితం కావాలని ముదిరాజ్ లకు పిలుపునిచ్చారు. బుధవారం టిడిపి రాష్ట్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఆలేరు నియోజకవర్గం కు చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ను కలిసి ఈ నెల 23న కొలనుపాకలో జరిగే అమరుడు పోలీస్ కిష్టయ్య విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరవ్వాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ ను వారు శాలువా కప్పి సన్మానించారు. కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ అమరుడు పోలీస్ కిష్టయ్య స్మారకార్థం ఆలేరు నియోజకవర్గం కొలనుపాకలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనియమన్నారు. పోలీస్ ఉద్యోగం చేస్తూనే ప్రత్యేక రాష్ట్రం సిద్ధించాలని కలలు కనడమే కాకుండా లక్ష్యం కోసం ప్రాణాలను బలిపెట్టిన ధీశాలి అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఇక్కడి ప్రజలకు మేలు జరువుతుందని కిష్టయ్య ఆశించారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేలా కృషి చేస్తామని కాసాని జ్ఞానేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీపీ మీడియా కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, ఆలేరు నియోజకవర్గ ముదిరాజ్ సంఘం నాయకులు గడ్డం సిద్ధులు, బి.శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.



మల్కాజ్గిరి నియోజకవర్గం నేరేడ్మెట్ క్రాస్ రోడ్ లో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి నివాళులర్పించిన మల్కాజ్ గిరి కోఆర్డినేటర్స్ చిత్రాల సంతోష్ సాగర్, బత్తి నరసింహ గౌడ్, చింతల నరేష్ ముదిరాజ్ ,పితాని సత్యనారాయణ, వెంకటరమణ ,విజయ్ ,జోసఫ్,తదితరులు.



చొప్పదండి నియోజకవర్గం లో

## టిటిడిపి కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి



బుధవారం ఎన్టీఆర్ భవన్లో బాబు జగ్జీవన్ రాం జయంతి కార్యక్రమాన్ని తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఘనంగా సందర్భంగా బాబు జగ్జీవన్‌రాం చిత్రపటానికి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, తెలుగుదేశం పార్టీ నాయకులు పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఈ రోజు మనం ఊపిరి పీల్చుకోవడానికి ఇద్దరు మహానుభావులు కారణం, వారు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రాం అని అన్నారు. అంటరానితనం బాధలను వీరు స్వయంగా అనుభవించారు. వీరు స్వాతంత్ర్యాన్ని ఎందుకు తీసుకొచ్చారో మనమందరం ఆలోచించాలి. ఎస్సీ, ఎస్టీలు వాళ్ల వాళ్ళ కాళ్లమీద నిలబడాలనే ఉద్దేశంతో ఎన్నో కార్యక్రమాలను చేశారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు ఈ మహానుభావులు కల్పించిన భిక్ష. వీరి స్ఫూర్తితోనే పేద, బడుగు వర్గాలకు న్యాయం చేయాలని ఎన్టీ రామారావు పెద్ద ఎత్తున కార్యక్రమాలను అమలు చేశారని అన్నారు. అలాంటి మహానుభావులను తలుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటి తరానికి అటువంటి మహనీయుల గురించి తెలియజెప్పాల్సి ఉందని అన్నారు. జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రాం సమసమాజం స్థాపన కోసం కృషి చేశారని అన్నారు. వీరి ఆశయాలను తెలుగుదేశం పార్టీ ముందుకు తీసుకెళ్తుందని అన్నారు. టీడీపీ రాష్ట్ర నాయకులు పొలంపల్లి అశోక్ మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్‌ం బీహార్లో జన్మించి ఎంతో కష్టపడి అంచెలంచలుగా ఎదిగి ఉపప్రధానిగా పని చేసి భారతదేశానికి ఎన్నో సేవలు చేశారని అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తరువాత దళితుల కోసం పనిచేసిన వారు బాబు జగ్జీవన్‌ం అని అన్నారు. దళితులకు ఎన్టీఆర్, చంద్రబాబు, తెలుగుదేశం పార్టీ ఎన్నో అవకాశాలు ఇవ్వడం జరిగిందన్నారు. లోక్ సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి, రాష్ట్ర ఆర్థిక మంత్రిగా మహేంద్రనాథ్ కు తెలుగుదేశం పార్టీ అవకాశం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య, అజ్మీర రాజు నాయక్, షేక్ ఆరీఫ్, రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ బియ్యని సురేష్, వెజంఢ్ల కిషోర్, సాయితులసీ, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి



వనపర్తి జిల్లా టిడిపి కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించిన టిటిడిపి నాయకులు



కాగజ్ నగర్ సర్ సిల్క్ చౌరస్తా లో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన గుళ్లపల్లి ఆనంద్ తదితరులు



మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా హైదర్ నగర్ లో నివాళు లర్పించిన భానుప్రసాద్ , కొడాలి రవికుమార్ , మహేష్ సదా . మహేష్ గౌడ్ , హైమద్ , సలీం . సంగయ్య , షాదుల్లా , స్వామి , రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భముగా సనత్ నగర్ లోని శ్యామలకుంటలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన టిటిడిపి బిసి విభాగం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సతీష్ కుమార్, కానురి జయశ్రీ, బోనాల శ్రీనివాస్ గౌడ్, యాదగిరి, తదితరులు.



కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని రామడుగు మండలం వన్నారం గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని పార్టీ మండల కో-ఆర్డినేటర్ అమిరిశెట్టి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.



కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గం ఎల్లారెడ్డిపేట మండలం లోని ఎల్లారెడ్డిపేట, బండ లింగంపల్లి గ్రామాల్లో ఈరోజు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా సభ్యత్వ నమోదు ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా 20 సభ్యత్వాలు నమోదు చేశారు.